మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
17వ వసంతంలోకి

శుక్రవారం 2 ఆగస్టు 2024 పేజీలు 8


## ఏపీ ముఖ్యమంత్రితో కలిసి శ్రీశైలం ప్రాజెక్టును సందర్శించిన ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ



**అమ్రాబాద్ మేజర్‌న్యూస్:** అమ్రాబాద్ మండలపరిధిలో గల నల్లమల అడవిని అభివృద్ధి చేసి పర్యాటక కేంద్రంగా మార్చటానికి రెండు రాష్ట్రాలుసహకరించాలని,కోరుతూ గురువారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో డిసిసి అధ్యక్షులు ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ కలిసి చర్చించారు. గురువారం ఏపీ ముఖ్యమంత్రి ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శ్రీశైలం మల్లికార్జున స్వామి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం కృష్ణమ్మకు జలహారతులు నిర్వహించారు. ఏపీ సీఎం చంద్రబాబు నాయుడుతో డిసిసి అధ్యక్షులు ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ కలిసి శ్రీశైలం డ్యామ్ ను సందర్శించారు. నల్లమల్ల అడవి ప్రాంతం పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చెందడానికి రెండు రాష్ట్రాలకు సహకారం ఎంతో అవసరమని ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ అన్నారు.

## గద్వాల ఎమ్మెల్యే కాంగ్రెస్‌లోనే కొనసాగుతారు

**- పార్టీ మారుతున్నారు అనేది అవాస్తవం : మంత్రి జూపల్లి**



**గద్వాల ప్రతినిధి, మేజర్‌న్యూస్:** గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలోనే కొనసాగుతారని మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. గురువారం ఉదయం గద్వాల ఎమ్మెల్యే నివాసంలో అల్పాహారం స్వీకరించారు. అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సవేశంలో ఆయన మాట్లాడుతూ పలు ప్రధాన పత్రికల్లో, మీడియాలో, సోషల్ మీడియాలో వచ్చిన వార్తలు అవాస్తవం అన్నారు. అసెంబ్లీ లాబీల్లో ఇంతకు ముందు పరిచయం ఉన్న వారితో మాట్లాడడం తప్పేం కాదు.. అలా మాట్లాడినంత మాత్రాన కాంగ్రెస్ పార్టీ వీడి బీఆర్ఎస్ పార్టీలో చేరినట్లు కాదు అని మంత్రి స్పష్టం చేశారు. గద్వాల నియోజకవర్గ అభివృద్ధి కోసం ఎమ్మెల్యే బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్ పార్టీలోకి చేరారని, జూలై 30న కెటిఆర్ ను ఎమ్మెల్యే స్నేహపూర్వక వాతావరణంలోనే కలిసారన్నారు. కాంగ్రెస్ ను వీడి బిఆర్ఎస్ లో చేరారు అనే వార్తల్లో వాస్తవం లేదన్నారు. సవేశం అనంతర మంత్రి జూపల్లి కృష్ణారావు తో కలిసి దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి, గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి అసెంబ్లీకి బయలుదేరారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బాలానగర్ మండలంలో
# నకిలీ ఎరువుల తయారీ...?

**- కొన్ని ఏళ్ల నుండి నడుస్తున్నట్లు సమాచారం...!**
**- వ్యవసాయ శాఖ అనుమతి లేకపోవడంతో సీజ్ చేసినట్లు ఏవో ప్రశాంత్ రెడ్డి వెల్లడి...**
**- నకిలీదా లేదా అని నిర్ధారించేందుకు ల్యాబ్ టెస్టింగ్‌కు తరలిస్తున్నట్లు స్పష్టం**



**బాలానగర్ మేజర్ న్యూస్ :** బాలానగర్ మండలం గౌతాపూర్ గ్రామ పంచాయతీ పరిధిలో ఏర్పాటు చేయబడిన విజయ ఆగ్రో టెక్ పరిశ్రమలో అనుమానా స్పస్థితిలో నకిలీ ఎరువులను తయారు చేస్తున్నారన్న సమాచారంతో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వెంకటేష్, స్థానిక వ్యవసాయ శాఖ అధికారి ప్రశాంత్ రెడ్డి, స్థానిక ఎస్సై తిరుపాజి విచారణ నిర్వహించారు. వ్యవసాయ శాఖ అనుమతులు లేకుండానే కొన్నేళ్ల నుండి పరిశ్రమ యజమాని మధుకర్ రెడ్డి ఉత్పత్తులు చేపట్టినట్లు తెలిపారు. ప్రభుత్వం నుంచి వ్యవసాయ శాఖ నుంచి పొందిన అనుమతి పత్రాలు చూయించాలని జిల్లా వ్యవసాయ అధికారి వెంకటేష్ ప్రశ్నించారు. దీంతో పరిశ్రమ యజమాని మధుకర్ రెడ్డి పొంతనలేని సమాధానాలు చెప్పు సరైన అనుమతి లేని పత్రాలు చూయించారు. ఉత్పత్తి అయిన ఎరువులను ల్యాబ్ టెస్టింగ్‌కు మిగతా 2లో

## బ్యాంకుల రుణాలను సద్వినియోగం చేసుకుని
# ఆర్థిక అభివృద్ధి సాధించాలి

**- ఆర్‌బిఐ ఎల్‌డీవో పల్లవి, డీఆర్‌డీవో ఉమాదేవి**
**- పెద్దమందడి ఏపీజీవీబీ ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన సదస్సు**





**పెద్దమందడి, మేజర్ న్యూస్ :** బ్యాంకులు అందించే వివిధ రకాల సేవలను, రుణాలను సద్వినియోగం చేసుకుని ఖాతాదారులు ఆర్థికాభివృద్ధి సాధించాలని ఆర్‌బిఐ ఎల్‌డీవో పల్లవి డీఆర్‌డీవో ఉమాదేవి సూచించారు. గురువారం ఏపీజీవీబీ బ్యాంకు ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని ఐకేపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఆర్థిక అక్షరాస్యత అవగాహన సదస్సు కార్యక్రమానికి ఆర్‌బీఐ ఎల్‌డీవో పల్లవి, ఎల్‌డీఎం కౌశల్ కిషోర్ పాండే, డీఆర్‌డీవో ఉమాదేవి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వివిధ బ్యాంకులలో తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించి తిరిగి అధిక రుణాలను పొందాలని మొబైల్ బ్యాంకింగ్, ఇంటర్‌నెట్ బ్యాంకింగ్ సేవల గురించి ప్రతి ఒక్కరు తెలుసుకోవాలని, సైబర్ సెక్యూరిటీ గురించి వారు ఖాతాదారులకు వివరించారు. ప్రతి ఖాతాదారుడికి కూడా తప్పనిసరిగా నామిని ఉండేలా చూసుకోవాలని సూచించారు. రుణాలను సకాలంలో చెల్లించడం తో పాటు బ్యాంకుల్లో పొదుపులు చేసుకోవాలని సూచించారు. ఎఫ్ఎల్‌సి కౌన్సిలర్ సురేష్ రెడ్డి మాట్లాడుతూ... ప్రతి ఒక్కరు సామాజిక భద్రత పథకాలైనా పీఎంజెబీవై, పీఎంఎస్‌బీవై ఇన్సూరెన్స్ చేసుకోవాలని సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరు ఏపీవై లో భాగస్వాములు కావాలని కోరారు. మోసపూరిత కాల్స్ నమ్మకూడదని ఓటీపీలు ఎవరికి కూడా చెప్పకూడదని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో డీపీఎం భాషా నాయక్, ఏపీఎం నాగమణి, ఏపీజీవీబీ బ్రాంచ్ మేనేజర్ జ్ఞానేష్ గౌడ్, ఫీల్డ్ ఆఫీసర్స్ అరుణ్ క్రాంతి, దక్షేశ్వర్ రెడ్డి, ఎల్‌డీఎం ఆఫీస్ సిబ్బంది సాయికుమార్, ఖాతాదారులు, గ్రామ పెద్దలు ,బ్యాంకు మిత్రలు పాల్గొన్నారు.

## జూరాల ప్రాజెక్టుకు భారీగా చేరుతున్న వరద ప్రవాహం



**ధరూర్ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టుకు కృష్ణానది పరిధిలో ఎక్కువన వర్షాలు వరదలతో నది పరిధిలోని ప్రాజెక్టులకు వరద ప్రవాహము కొనసాగుతుంది కొన్ని రోజులుగా ఆల్మట్టి ప్రాజెక్టు ,నారాయణపూర్ ప్రాజెక్టు నుంచి భారీగా వరద ప్రవాహం పెరుగుతూ వస్తుంది.ఎగువన కురుస్తున్న వర్షాలతో వరద ఉధృతి రోజురోజుకు పెరుగుతూ వస్తుంది. జూరాల ప్రాజెక్టుకు భారీగా వరద నీరు వచ్చి చేరుతున్నది. ప్రాజెక్టుకు ఎగువ నుంచి 3,15,000 క్యూసెక్కుల నీరు వస్తుందని అధికారులు తెలిపారు. అంతే మొత్తంలో దిగువనున్న శ్రీశైలం ప్రాజెక్టుకు 42 గేట్లు తెరిచి 2,80,908 క్యూసెక్కుల నీటిని దిగువన ఉన్న శ్రీశైలం ప్రాజెక్టుకు నీటిని విడుదల చేస్తున్నారు. నెట్టెంపాడు ఎత్తిపోతల పథకానికి 750 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. విద్యుత్ ఉత్పత్తి కోసం 18,436 క్యూసెక్కుల నీటిని , భీమా లిఫ్ట్ 2కు 750 క్యూసెక్కుల నీటిని ఆవిరి రూపంలో 45 కుడి కాలువ ద్వారా 658 క్యూసెక్కుల, ఎడమ కాలువ ద్వారా 820 , సమాంతర కాలువల ద్వారా 850 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 9,657 టీఎంసీలు కాగా ప్రస్తుతం 8,068 టీఎంసీల నీటి నిల్వ ఉంది మొత్తం దిగువకు ప్రాజెక్టు నుంచి 3,03,097 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు.

సూర్య
www.suryaa.com
శుక్రవారం
2 ఆగస్టు 2024

## నకిలీ ఎరువుల తయారీ..?

(మొదటిపేజీ తరువాయి)



పంపించడం జరుగుతుందని పేర్కొన్నారు. అధికారులు పరిశ్రమను తాత్కాలింగంగా మూసివేసి సీజ్ చేశారు. సమగ్ర విచారణ అనంతరం కేసు నమోదు చేస్తామని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వెంకటేష్, మండల వ్యవసాయ అధికారి ప్రశాంత్ రెడ్డిలు వెల్లడించారు. ఈ పరిశ్రమ స్థానికంగా ఏర్పాటు అయినప్పటికీ స్థానిక రైతన్నలకు ఎలాంటి ఉత్పత్తులు అందజేయలేదని, పరిశ్రమ బండారం బయటపడే అవకాశం ఉందనే అనుమానంతో స్థానిక రైతులకు విక్రయించలేదని పలువురు రైతులు పేర్కొనడం గమనార్హం.

## విజయవంతమైన ఉచిత కంటి వైద్య శిబిరం



**మక్తల్ మేజర్‌న్యూస్:** పట్టణంలోని లయన్స్‌క్లబ్ సేవా భవనం నందు కందూరి రామ్ రెడ్డి కంటి ఆసుపత్రి సౌజన్యంతో లయన్స్ క్లబ్ మక్తల్ బీమా ఆధ్వర్యంలో, లయన్ డీవీ చారి అధ్యక్షతన లయన్ అనుగొండ శ్రీనివాసులు విజన్ డిస్ట్రిక్ట్ చైర్‌పర్సన్ సహకారంతో మెగా కంటి వైద్య శిబిరం విజయవంతంగా నిర్వహించారు. దాదాపు వంద మంది వరకు కంటి చికిత్స కోసం హాజరు కాగా, పరీక్షించి కంటి శస్త్రచికిత్స అవసరం ఉన్న ముప్పై మందిని ఆపరేషన్ కోసం పాలమూరు రాంరెడ్డి కంటి ఆసుపత్రికి తరలించారు. ప్రతి నెలా క్రమం తప్పకుండా ఉచిత కంటి వైద్య శిబిరం ఉంటుందని, మఖ్తల్ ప్రాంత వాసులు సద్వినియోగం చేసుకోవాలని డివి చారి కోరారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ కో ఆర్డినేటర్ అంబాదాస్ రావు,సభ్యులు కట్టా వెంకటేష్, సత్యాంజనే యులు, మామిళ్ల పృథ్వీరాజ్, శరణప్ప, రవికుమార్ గౌడ్, కంటి వైద్య నిపుణులు ప్రమోద్ తదితరులు పాల్గొన్నారు.

## రైతు బీమాకు దరఖాస్తు చేసుకోండి : ఏవో అనిత

**అలంపూర్ మేజర్ న్యూస్:** మండల పరిధిలోని ఆయా గ్రామాలలో ఉన్న రైతులు రైతు భీమా కోసం దరఖాస్తు చేసుకోవాలని అల్లంపూర్ మండల వ్యవసాయ అధికారి అనిత ఒక ప్రకటనలో తెలిపారు. రైతు బీమా కోసం 2024 సంవత్సరం గాను జూన్ 28 ,2024 వరకు పట్టాదారు పాసుపుస్తకం పొందిన రైతులతో పాటు గతంలోనే పాస్ పుస్తకాలు ఉండి ఇప్పటివరకు రైతు బీమా చేయించుకుని రైతులు ఈనెల 5వ తేదీ లోపు రైతు బీమా కోసం దరఖాస్తు చేసుకోవాలని ఇది రైతులకు చివరి అవకాశం అని తెలిపారు. అర్హులైన రైతులు రైతు బీమా దరఖాస్తు పత్రము, పట్టా పాస్ పుస్తకం, రైతు ఆధార్ ,మరియు నామిని ఆధార్, జిరాక్స్ లతోపాటు ఆయా శివారు వ్యవసాయ విస్తీర్ణం అధికారి వద్ద దరఖాస్తు చేసుకోవాలని ఆమె రైతులకు సూచించారు.

## సమస్యల పరిష్కారంలో పాలకులు విఫలం- సిపిఐ




**వనపర్తి టౌన్, మేజర్‌న్యూస్:** ప్రజల సమస్యల పరిష్కారంలో పాలకులు విఫలమ య్యారని సిపిఐ జిల్లా నేతలు ఆరోపించారు. ప్రజల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సిపిఐ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో వనపర్తి మున్సిపాలిటీ వద్ద ధర్నా చేశారు. ముందుగా అంబేద్కర్ చౌక్ నుంచి మున్సిపల్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి ధర్నా నిర్వహించారు. సమస్యలు పరిష్కరించాలని పెద్దపెట్టున నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు నాగన్న,శాంతన్న, చిలుక కృష్ణయ్య, ఎత్తం మహేష్, వంశీ, జయమ్మ, చంద్రశేఖర్, నజీర్, లింగస్వామి, శాంతన్న, వెంకటేశ్వర్లు, బాలయ్య, స్వామి, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఐజ మున్సిపాలిటీ ఇన్చార్జి కమిషనర్‌గా లక్ష్మారెడ్డి



**ఐజ మేజర్ న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గం అయిజ మునిసిపాలిటీ కేంద్రంలో మున్సిపాలిటీ కమిషనర్‌గా సి సత్యబాబు గా ఉన్న సంగతి తెలిసిందే అయితే ఆయన పోయిన బుధవారం తరికున కమిషనర్ సత్యబాబు పదవి విరమణ చెందారు ఆయన స్థానంలో వడ్డేపల్లి కమిషనర్‌గా ఉన్న లక్ష్మారెడ్డి ఐజ మున్సిపాలిటీ కమిషనర్ ఇన్చార్జిగా గురువారం బాధ్యతలను చేపట్టారు.

## తల్లిపాలు పిల్లలకు శ్రేయస్కారం : సిడిపిఓ వెంకటమ్మ



**కల్వకుర్తి మేజర్ న్యూస్:** తల్లిపాలు పిల్లలకు శ్రేయస్కారమని సిడిపిఓ వెంకటమ్మ తెలిపారు. గురువారం మండల పరిధిలోని వ నా ంా చ ల , పట్టణంలోని వడ్డెర బస్తి సెంటర్లో తల్లిపాల వారోత్సవాల కార్యక్రమం నిర్వహించారు, తల్లిపాల ప్రాముఖ్యత గురించి తల్లులకు వివరించారు, అనంతరం సిడిపిఓ వెంకటమ్మ మాట్లాడుతూ బిడ్డ పుట్టిన వెంబడే వచ్చే ముర్రుపాలను గంటలోపు త్రాగించాలని, అమ్మ పాలు అమృతం వంటివన్నారు, ముర్రు పాలు తాగిన బిడ్డలో గుండెజబ్బులు, క్యాన్సర్, బిపి, తీవ్ర శాసకోశ వ్యాధులు, ఎలర్జీ వ్యాధులు ఎదుర్కొనే శక్తి ఎక్కువగా ఉంటుందన్నారు, తల్లిపాలు సులభంగా జీర్ణం అవుతాయన్నారు, పిల్లల్లో మేధాశక్తి పెంపొందుతాయని, ముర్రుపాలు తప్పనిసరిగా తాగించాలని సూచించారు, ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ పద్మావతి, డాక్టర్ భాగ్యలక్ష్మి, ఏఎన్ఎం వరలక్ష్మి, అంగన్వాడి టీచర్స్ కృష్ణవేణి, మాధవి, ఆశ వర్కర్ అఖిల, తల్లులు, గర్భిణీలు తదితరులు పాల్గొన్నారు.

## జూనియర్ కళాశాల ప్రిన్సిపల్‌గా రాంరెడ్డి



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** వనపర్తి జిల్లా వీపనగండ్ల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ విధులు నిర్వహించిన బి, రామ్ రెడ్డి కల్వకుర్తి ప్రభుత్వ జూనియర్ కళాశాల కు ప్రిన్సిపాల్ గా బదిలీపై వచ్చారు, ఇక్కడ పనిచేసిన ప్రిన్సిపల్ సురేందర్ రెడ్డి నాంపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలకు బదిలీ అయ్యారు, ఈ సందర్భంగా అధ్యాపక బృందం బాగోద్వేగానికి గురయ్యారు, కళాశాలకు ఆయన చేసిన సేవలను కొనియాడారు, అదేవిధంగా ప్రిన్సిపల్ రామ్ రెడ్డి మ్యాథమెటిక్స్ లెక్చరర్ గా దశాబ్దకాలం పనిచేసిన అనుభవం ఉంది, ఈ సందర్భంగా అధ్యాపక బృందం, విద్యార్థులు శాలువా బొకేతో ఘనంగా సత్కరించారు, ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ రామ్ రెడ్డి మాట్లాడుతు ఈ కళాశాలలో అంకితభావంతో సమర్ధవంతంగా విద్యా బోధించి జిల్లా, రాష్ట్ర స్థాయిలో ర్యాంకులు సాధించడం పట్ల అధ్యాపకులను అభినందించారు, ఇలానే కృషిచేసి విద్యార్థులను ప్రతిభావంతులను చేయాలని, అందుకు అందరం సమిష్టిగా పని చేయాలని కోరారు, ఈ కార్యక్రమంలో అధ్యాపకులు మల్లేష్ , రమాకాంత్, రాజేష్, అలీ, శ్రీనివాస్, భీమేష్, పరశురాం, మల్లిఖార్జున్, తదితరులు ఉన్నారు.

## ఘనంగా ప్రపంచ ఆటో డ్రైవర్ల దినోత్సవం



**అచ్చంపేట మేజర్ న్యూస్ :** ప్రపంచ ఆటో డ్రైవర్ల దినోత్సవం సందర్భంగా గురవారము నాడు అచ్చంపేట పట్టణంలోని కొత్త బస్టాండు ఆవరణలో రామ్ రహీం లోకల్ ఆటో యూనియన్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి పెద్ద ఎత్తున ప్రపంచ ఆటో డ్రైవర్ల దినోత్సవం సందర్భంగా ఘనంగా సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆటో యూనియన్ నాయకుడు మహబూబ్ అలీ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ప్రపంచ ఆటో డ్రైవర్ల దినోత్సవం జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ప్రపంచ ఆటో డ్రైవర్ల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆటో డ్రైవర్ యూనియన్ అధ్యక్షులు మహబూబ్ అలీ, వెంకటేష్, ఉస్మాన్ ,శంకర్, అషు ముస్తాక్, అఖిల్,శ్రీనివాస చారి,జహంగీర్, కాజ, మియాబురాన్, నిరంజన్, హరి సింగ్, కాజా మియా, శివ, అజ్జు, చందు,అన్వర్జ్ అజ్జు, చాంద్, అశోక్, లక్ష్మయ్య, షౌకత్ అజ్జు తదితరులు పాల్గొన్నారు.

## అమ్మ ఆదర్శ పాఠశాలల పనులు వేగవంతం చేయాలి

### - జిల్లా విద్యాశాఖ అధికారి రవీందర్




**మహబూబ్ నగర్ మేజర్ న్యూస్ :** గురువారం పట్టణంలోని పోలీస్ లైన్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల మరియు ప్రాథమిక పాఠశాలలను ఆకస్మికంగా సందర్శించిన జిల్లా విద్యాశాఖ అధికారి పాఠశాల ఆవరణలో జరుగుతున్న అమ్మ ఆదర్శ పాఠశాల పనులను పర్యవేక్షించారు. పెండింగ్ లో ఉన్న కాంట్రాక్టర్ బిల్లులను చెల్లించి త్వరలో అమ్మ ఆదర్శ పాఠశాల పనులను పూర్తి చేయాలని ఆదేశించారు. అసంపూర్తిగా మరుగుదొడ్ల నిర్మాణమును త్వరలో పూర్తి చేయాలని ఆదేశించినారు. పాఠశాలలో విద్యార్థుల బోధన అభ్యసన సామర్థ్యాలను పరిశీలించారు. ఉపాధ్యాయుల హాజరు పట్టికలో ఇతర రిజిస్టర్లను తనిఖీ చేశారు. కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి జయ శ్రీ పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## తల్లిపాలు బిడ్డకు శ్రేష్టం : ఐసిడిఎస్ సూపర్వైజర్ రశీదునిసా



**చారకొండ, మేజర్ న్యూస్ :** తల్లిపాలు బిడ్డకు శ్రేష్ఠం అని ఐసిడిఎస్ సూపర్వైజర్ రశీదు నీసా అన్నారు. అంగన్వాడి కేంద్రాల్లో నిర్వహిస్తున్న తల్లి పాల వారోత్సవాల్లో భాగంగా మండల కేంద్రంలో గురు వారం అంగన్వాడి సెంటర్‌లో ప్రపంచ తల్లిపాల వారోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా జరుపుకొన్నారు. ఈసందర్భంగా ఐసీడీఎస్ సూపర్వైజర్ రశీదునిసా, హెల్త్ సూపరిండెంట్ శేఖర్ రెడ్డిలు మాట్లాడుతూ అప్పుడే పుట్టిన బిడ్డకు తల్లి ముర్రు పాలు తాగిస్తే ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. కార్యక్రమంలో సీహెచ్వి ఎన్డీవీచారి, ఏఎన్ఎం అలివేల, ఆశా కార్యకర్తలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## వార్డులో నెలకొన్న సమస్యలు పరిష్కరించండి : సిపిఎం డిమాండ్



**కల్వకుర్తి మేజర్‌న్యూస్:** వార్డులలో నెలకొన్న సమస్యలు పరిష్కరించండని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి, ఆంజనేయులు అధికారులను కోరారు. గురువారం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పట్టణంలోని రాఘవేంద్ర కాలనీలో పర్యటించి ప్రజల సమస్యలు తెలుసుకున్నారు, డ్రైనేజీ , సిసి రోడ్లు, వీధి దీపాలు సరిగా లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వెంటనే పరిష్కరించాలని పేర్కొన్నారు, ప్రజలకు కనీస మౌలిక వసతులు కల్పించలేని స్థితిలో మున్సిపల్ అధికారులు ఉన్నారని మండిపడ్డారు, ఇకనైనా వార్డులలో నెలకొన్న సమస్యలు గుర్తించి వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు, సిపిఎం పార్టీ జిల్లా నాయకులు బాల్ రెడ్డి, పరశురాములు, మాజీ ఎంపిటిసి ఈశ్వర్ మమ్మద్ తదితరులు ఉన్నారు.

## సాంఘిక సంక్షేమ గురుకుల లైబ్రేరియన్‌గా ప్రేమ్ కుమార్



**గద్వాల ప్రతినిధి, మేజర్‌న్యూస్:** గద్వాల సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో లైబ్రేరియన్‌గా వి. ప్రేమ్ కుమార్ నియమితులయ్యారు. గత సంవత్సరం గురుకుల బోర్డు నిర్వహించిన పోటీ పరీక్షలలో ఉత్తీర్ణత పొంది లైబ్రరీయాన్ ఉద్యోగం పొందారు. గురువారం ప్రభుత్వ నుంచి ఉత్తర్వు రాగానే గద్వాల సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ పి.కళ్యాణి సమక్షంలో ఉద్యోగం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా అధ్యాపక బృందం అశోక్, నాగరాజ్, ఆంజనేయులు, వినయ్ అభినందనలు తెలిపారు.

**డాక్యుమెంట్స్ పోయినవి**

జి బ్రహ్మయ్య తండ్రి జి లక్ష్మయ్య డాక్యుమెంట్ నెంబర్ 312/2002, ప్లాట్ నంబర్ 96, విస్తీర్ణం 133.33 గజాలు, పల్లబుర్జు శివారు, గ్రామం మరియు మండలం నారాయణపేట దొరికిన వారు సంప్రదించండి.

Cell: 9398279993

## జిల్లాలో 30, 30 (ఎ) పోలీసు యాక్ట్ అమలు : జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్

**నారాయణపేట మేజర్ న్యూస్ :** జిల్లాలో శాంతి భద్రతలను దృష్టిలో వుంచుకొని ఈ నెల ఆగస్టు 31 వరకు జిల్లా వ్యాప్తం గా 30,30(ఎ) పోలీసు యాక్ట్ 1861 అమలులో ఉంటుందని జిల్లా ఎస్పి యోగేష్ గౌతమ్ ఒక ప్రకటనలో తెలిపారు. కావున దీని ప్రకారం పోలీసు అధికారులకు ముందస్తు అనుమతి లేకుండా జిల్లా ప్రజలు, ప్రజా ప్రతినిదులు, వివిధ సంఘాలు ఎలాంటి ధర్నాలు, రాస్తా రోకోలు, నిరసనలు, ర్యాలిలు, పబ్లిక్ మీటింగ్ లు, సభలు, సమావేశాలు నిర్వహించరాదని తెలిపినారు. అలాగే ప్రజల శాంతిభద్రతలకు భంగం కలిగించే విధంగా ప్రజా ధనానికి, ప్రభుత్వ ఆస్తులకు నష్టం కల్గించే చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేపట్టరాదని ఎస్పి హెచ్చరించారు. కాబట్టి జిల్లా ప్రజలు, ప్రజా ప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు పోలీసు వారికి ఇట్టి విషయంలో సహకరించాలని ఎలాంటి అనుమతి లేకుండా పై చర్యలకు పాల్పడితే సంబంధిత వ్యక్తులపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్పీ తెలిపారు.

## మోది ఇచ్చిన మాట నిలబెట్టుకోన్నడు

### %హాజ% మోర్చ మండల అధ్యక్షులు సాయిలు



**దామరగిద్ద మేజర్ న్యూస్ :** ఎస్సి ఎస్టి వర్గికరణపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును స్వాగతిస్తున్నట్లు మండల అధ్యక్షులు సాయిలు గురువారం ఒక.ప్రకటనలో పేర్కొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .అణగరిన వర్గల దశాబ్దల పోరటానికి న్యాయం జరిగిందాని అలుపెరుగని పోరాట యోధుడు మందక్రృష్ణ మదిగకు అభినందనలు తెలియజేశారు అంతేకాకుండా ఎస్సి వర్గీకరణకు మోది ప్రభుత్వం కట్టుబడి ఉందని ఇచ్చిన మాట నిలబెట్టుకోన్న ప్రధాని మోది కి యావత్ దేశం అభినందనలు తెలిపిందన్నారు 30 ఏళ్ల పోరాటం ఫలించిందన్నారు ఎస్సీ ఎస్టీ వర్గికరణ అంటే ఏమిటి ఎస్సీ ఎస్టీ కుల లో అంతర్ గతంగ రిజర్వేషన్ లు అందరికీ సమానంగా అందడామే ఈ వర్గీకరణ ముఖ్య ఉద్దేశ్యమన్నారు.

## న్యాస్ ఓరియంటేషన్ కార్యక్రమానికి హాజరైన అడిషనల్ కలెక్టర్



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** విద్య బోధనలో ఉపాధ్యాయులు ప్రణాళిక బద్ధంగా ముందుకు పోవాలని నారాయణపేట జిల్లా అదనపు కలెక్టర్ మయాంక్ మిత్తల్ అన్నారు. గురువారం యాదగిరి రోడ్డులో గల తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో 2024-న్యాస్ ఓరియంటేషన్ కార్యక్రమానికి హాజరై పరిశీలించారు. 3,6,9 తరగతులకు జిల్లా రిసోర్స్ పర్సన్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులకు ప్రశ్నాపత్రాల తయారీ విద్యాబోధన తదితర అంశాలపై శిక్షణ ఇచ్చారు. అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రణాళిక బద్ధంగా పరీక్షలకు విద్యార్థులను ప్రిపేర్ చేసెల ఉపాధ్యాయులు ముందుకు పోవాలని అన్నారు.

## ఏయన్.యం సుజాత సేవలు మరువలేనివి - మాజీ యంపీటీసీ గవినోళ్ల బలరాంరెడ్డి



**మక్తల్ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని సంగంబండ ఆరోగ్య ఉప కేంద్రంలో గత పదేళ్లుగా ఏయన్.యంగా విధులు నిర్వహిస్తున్న సుజాత సేవలు మరువలేనివి అని.గర్భిణీలు, బాలింతలు, నవజాత శిశువులకు ఆమె అందించిన వైద్య సేవలు వెలకట్టలేనివని మాజీ యంపీటీసీ జి.బలరాంరెడ్డి అన్నారు. సంగంబండ ఏయన్.యంగా పని చేస్తున్న సుజాత ఇటీవల జరిగిన బదిలీ ప్రక్రియలో వేరే చోటుకు బదిలీ అయ్యారు.ఈ సందర్భంగా గురువారం ఉప కేంద్రం వద్ద గ్రామస్తులు ఆమెను పూలమాల, శాలువాలతో ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు. అలాగే సుజాత స్థానంలో నూతనంగా బాధ్యతలు చేపట్టిన అనూష ను సైతం ఘనంగా సన్మానించి స్వాగతించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బాల్ రెడ్డి, నాయకులు గవినోళ్ల గోపాల్ రెడ్డి, కేశవరెడ్డి, గజ్జలప్ప, వైద్యులు మల్లికార్జున్, వీరోచిత, అంగన్ వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు, పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ డిగ్రీ అండ్ పీజీ కళాశాల ప్రిన్సిపల్‌గా ప్రొఫెసర్. రాజేంద్రప్రసాద్



**పాలమూరు మేజర్‌న్యూస్ :** ప్రభుత్వ ఎన్టీఆర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ అండ్ పీజీ అటానమస్ కళా శాల ప్రిన్సిపాల్‌గా ప్రొఫెసర్. రాజేంద్రప్రసాద్ గురువారంనాడు బాధ్యతలు స్వీకరించారు. రాజేంద్రబప్రసాద్ ఎకనామిక్స్ లెక్చరుగా 1998 న ప్రభుత్వ డిగ్రీ కళాశాల, బాన్సువాడలో తన ప్రస్థానం మొదలైంది. తర్వాత ప్రిన్సిపాల్‌గా పదోన్నతిపై 2016న బి.ఆర్. అంబేద్కర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చేరడం జరిగింది. ప్రస్తుతం ఎన్టీఆర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ అండ్ పీజీ అటానామస్ కళాశాల ప్రిన్సిపల్ గా జనరల్ ట్రాన్స్ఫర్స్‌లో కళాశాలకు బదిలీపైవచ్చారు. కెప్టెన్ విజయకుమార్ బాబు జగ్జీవన్ రామ్ డిగ్రీ కళాశాల నారాయణగూడకు బదిలీపై వెళ్లారు .ప్రొఫెసర్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ, కళాశాలకు హోదా పొందడం అభినందనీయం అంటూ ప్రస్తుతం తన ముందున్న లక్ష్యం అన్నారు. కళాశాలను అటానమస్ సహోదతో రాష్ట్రంలోనే గుర్తింపు పొందేలా చేస్తానని నాకు గతంలో అటానమస్ కళాశాలలో చేసిన అనుభవంతో మనమంతా కలిసి ఎన్నో ఆశలు, ఆశయాలతో మన కళాశాలకు విచ్చేసిన విద్యార్థినుల అభ్యున్నతికై కృషి చేయాలని తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల టీచింగ్ మరియు నాన్ టీచింగ్ స్టాఫ్ అందరు కలిసి ప్రిన్సిపాల్‌ను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు.

## ఘనంగా ఆటో డ్రైవర్ల దినోత్సవ వేడుకలు



**పాలమూరు మేజర్ న్యూస్ :** ఐఎన్టీయూసీ ఆటో యూనియన్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని మల్లికార్జున్ చౌరస్తాలో గురువారం ఆటో డ్రైవర్ల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఎస్.వినోద్ కుమార్, ఆటో యూనియన్ నాయకులతో కలిసి కేక్ కట్ చేసి ఆటో డ్రైవర్లకు శుభాకాంక్షలు తెలిపారు. ఐఎన్టీయూసీ జిల్లా అధ్యక్షుడు రాములుయాదవ్ మాట్లాడుతూ ప్రజలకు సేవలు అందించడంలో ఆటో డ్రైవర్లు ముందుంటారని తెలిపారు. ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం వల్ల సరైన ఆదాయం లేక ఆటో డ్రైవర్లు ఇబ్బందులు పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆటో కార్మికులకు న్యాయం చేస్తుందని నమ్మకం ఉందని,ఆటో డ్రైవర్లు అధైర్యపడవద్దన్నారు. రాష్ట్ర ప్రభుత్వం త్వరలో ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేస్తుందని, ఏడాదికి రూ.12 వేలు ఆర్థిక సాయం అందిస్తుందని తెలిపారు. కార్యక్రమంలో ఐఎన్టీయూసీ ఆటో యూనియన్ పట్టణ అధ్యక్షులు షేక్ బాబుమియా, నాయకులు హాష్మీ, వినయకుమార్, రాజు, మహేష్ పాల్గొన్నారు.

## ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో సమస్యలు పరిష్కరించాలని వినతి



**పాలమూరు మేజర్ న్యూస్ :** ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని సిపిఎం ఆధ్వర్యంలో ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సూపరెన్టెంట్ సంపత్ కుమార్ కు గురువారం వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నల్లవెల్లి కురుమూర్తి మాట్లాడుతూ తమ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన సర్వేలో పలు సమస్యలు వెలుగులోకి వచ్చాయని వెంటనే పరిష్కరించేలా చూడాలని కోరారు. రోగుల పట్ల సహృదయంతో డాక్టర్లు వ్య వహరించాలని, ఆస్పత్రిలో అన్ని రకాల జబ్బులకు పరీక్షలు నిర్వహించాలని ,మందులు సరఫరా చేయాలని,సూపర్ స్పెషాలిటీ వైద్యం అందేలా చూడాలన్నారు.,ఖాళీ డాక్టర్ పోస్టుల భర్తీకి కృషి చేయాలని, పగిలిన కిటికీలవల్ల,ఈగలు దోమలు లోపలికి ప్రవేశించి రోగులకు ఇబ్బంది గురిచేస్తున్నాయని,ఫ్యాన్లను, లైట్లు రిపేరు చేయాలని, మరుగుదొడ్లకు బాత్రూములకు తలుపులు, కిటికీలు సక్రమంగా అమర్చాలని కోరారు.రోగులకు అందించే ఆహారం నాణ్యంగా ఉండేలా చూడాలని, ఓపి కి మరో కౌంటర్ పెంచాలని, అత్యవసర చికిత్సలో (ఎమర్జెన్సీ వార్డులో) డాక్టర్లు సిబ్బంది సంఖ్య పెంచాలని, హాస్పిటల్ లో పరిసరాల్లో పరిశుభ్రతను పెంచాలని వివరించారు. కార్యక్రమంలో పట్టణ నాయకులు రాజ్ కుమార్ పాల్గొన్నారు.

## 5వ, తారీకు వరకే రైతు భీమా చివరి అవకాశం - మండల వ్యవసాయ అధికారి అనిల్ కుమార్



**రేవల్లి మేజర్ న్యూస్ :** రైతు బీమా దరఖాస్తు చేసుకోవడానికి ఈ నెల 5 వ, తారీకు వరకే అవకాశం ఉందని, ఇంకా నాలుగు రోజుల సమయం మాత్రమే ఉందని మండల వ్యవసాయ అధికారి అనిల్ కుమార్ ఒక ప్రకటన విడిదల చేశారు, ఈ సందర్బంగా అనిల్ కుమార్ మాట్లాడుతూ మండల పరిధిలోని రైతులకు గతంలో రైతు భీమా లేనివారు, భీమా చేయని వారు, కొత్తగా భూమి పట్టా పాస్ పుస్తకలు ఈ సంవత్సరం జూన్ 28 తేదీ లోపు వచ్చినవారు అందరూ కూడా దరఖాస్తు చేసుకోవాలి అని తెలిపారు. రైతు భీమా చేసికోవడం రైతులందరికి ఎంతో ప్రయాజనకారం అని చెప్పారు.

## కామ్రేడ్ సుర్జిత్, కృష్ణమూర్తి సేవలు ఘననీయం - సిపిఎం జిల్లా కార్యదర్శి రాములు



**పాలమూరు మేజర్ న్యూస్ :** కమ్యూనిస్టు ఉద్యమంలో సుదీర్ఘకాలం పనిచేసిన హరికిషన్ సింగ్ సూర్జిత్, కృష్ణమూర్తి సేవలు ఘననీయమైనవని సిపిఎం జిల్లా కార్యదర్శి ఏ రాములు అన్నారు. సిపిఎం జిల్లా కార్యాలయంలో గురువారం కామ్రేడ్ హరికిషన్ సింగ్ సూర్జిత్16 వర్ధంతి, కామ్రేడ్ కృష్ణమూర్తి 18 వర్ధంతి సభను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హరికిషన్ సూర్జిత్ పదహారేళ్ల ప్రయాయంలోనే జాతీయ జెండాను ఎగురవేసి జైలుకు వెళ్లారని ఆయన జీవితంలో 10 సంవత్సరాల జైలు జీవితం, 8 సంవత్సరాల అజ్ఞాతవాసం గడిపారని, 1935లో పార్టీ సభ్యత్వము స్వీకరించి ఉమ్మడి కమ్యూనిస్టు పార్టీలో కేంద్ర కమిటీ సభ్యులుగా సుదీర్ఘకాలం పని చేశారని వివరించారు. సిపిఎం సీనియర్ నాయకులు కిల్లే గోపాల్ మాట్లాడుతూ కామ్రేడ్ కృష్ణమూర్తి తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో దళ నాయకుడిగా భూస్వాములను, దొరలను నైజాం రజాకార్లను ఎదుర్కొని ప్రజలకు అండగా, గ్రామ రాజ్యాలను ఏర్పాటు చేశారని తెలిపారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నల్లవెల్లి కురుమూర్తి ,రాజ్ కుమార్, వెంకటేష్, సురేష్ ,ప్రశాంత్, దిలీప్ ,లక్ష్మణ్ పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ కార్యకర్త అంతిమయాత్రలో పాల్గొన్న మాజీమంత్రి



**హన్వాడ మేజర్ న్యూస్ :** చిన్నదర్పల్లి వద్ద బుధవారం అర్ధరాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో హన్వాడ మండలంలోని పెద్దదర్పల్లి గ్రామాన్నికి చెందిన బిఆర్ ఎస్ కార్యకర్త నరేష్ గౌడ్ మృతి చెందారు. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ గురువారం ఆయన నివాసానికి చేరుకొని నివాళ్లు అర్పించారు. కుటుంబ సభ్యులని పరామర్శించారు. కుటుంబానికి పూర్తి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కర్ణాకర్ గౌడ్ గ్రామ మాజీ సర్పంచ్ వెంకన్న ఉపసర్పంచ్ ప్రవీణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఏఎస్ఐ గా పదోన్నతి పొందిన బి.అంజిలయ్య



**నారాయణపేట మేజర్ న్యూస్:** పోలీస్ స్టేషన్లో హెడ్ కానిస్టేబుల్ గా పనిచేస్తున్న బి.అంజిలయ్య ఏఎస్ఐగా పదోన్నతి పొందారు. 1990 బ్యాచ్‌లో కానిస్టేబుల్‌గా రిక్రూట్మెంట్ అయ్యి ఏఎస్ఐగా పదోన్నతి పొందినందుకు గురువారం జిల్లా ఎస్పీ యోగేష్‌గౌతమ్ ఎస్పీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఎస్పీ ఏఎస్ఐ రాంక్ వన్ స్టార్‌ను తొడిగి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ శాఖలో పదోన్నతి ఉత్సాహంతో పాటు మరింత బాధ్యత పెంచుతుంది అని అన్నారు. విధి నిర్వహణలో ఎక్కడ విధులు నిర్వర్తించిన ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ ప్రజలకు ఉత్తమ సేవలు అందించాలని, ప్రజల మన్ననలు పొందే విధంగా విధులు నిర్వర్తించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసిఆర్బి డీఎస్పీ మహేష్, తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
శుక్రవారం
2 ఆగస్టు 2024

## డా. బి.ఆర్.ఆర్ కళాశాల ప్రిన్సిపాల్‌గా జి. సుకన్య



**జడ్చర్ల మేజర్ న్యూస్ :** డా. బి. ఆర్ ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల నూతన ప్రిన్సిపాల్ గా జి. సుకన్య బాధ్యతలు చేపట్టారు. గత 4 సంవత్సరాలుగా ఇక్కడ పని చేసిన ప్రిన్సిపాల్ డా. అప్పియ చిన్నమ్మ సాధారణ బదిలీల్లో హైదరాబాద్ కు వెళ్లగా.. ఆమె స్థానంలో విద్యానగర్ హైదరాబాద్ లో ప్రిన్సిపాల్ గా విధులు నిర్వహించిన ప్రొఫెసర్ జి. సుకన్య ఈ కళాశాలకు ప్రిన్సిపాల్ గా విచ్చేశారు. బాధ్యతలు చేపట్టిన నూతన ప్రిన్సిపాల్ కు ఇంచార్జి ప్రిన్సిపాల్ డా. సదాశివయ్య, అధ్యాపక అధ్యాపకేతర బృందం, విద్యార్థులు గురువారం ఘనంగా స్వాగతం పలికారు. ప్రిన్సిపాల్ గా బాధ్యతలు స్వీకరించిన ఆమె తెలంగాణ బొటానికల్ గార్డెన్ లో మొక్కలు నాటి నీళ్లు పోశారు. అనంతరం అధ్యాపక, అధ్యాపకేతర బృందం విద్యార్థులనుద్దేశించి సెమినార్ హాల్ లో ఏర్పాటు చేసిన సభలో ఆమె మాట్లాడుతూ ఘనమైన చరిత్ర ఈ కళాశాలకు రావటం ఆనందంగా ఉందన్నారు. కళాశాల అభివృద్ధి కి తనవంతు కృషి చేస్తానని తెలిపారు. విద్యార్థులు ఎదిగితే కళాశాల అభివృద్ధి చెందినట్టే నన్నారు. ఈ సందర్భంగా బదిలీల్లో కొత్తగా వచ్చిన అధ్యాపక అధ్యాపకేతర బృందానికి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు కల్యాణి, నరసింహారావు, ప్రవీణ్, జయలీల తదితరులు పాల్గొన్నారు.

## రైతు భీమా కొరకు దరఖాస్తుల స్వీకరణ



**కోస్గి మేజర్ న్యూస్:** రైతు భీమా పథకం లో భాగంగా కొత్తగా రైతు భీమా కొరకు దరఖాస్తు చేసుకొని రైతులు దరఖాస్తులు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి నరేందర్ తెలిపారు. గురువారం మండల పరిధిలోని భోగారం గ్రామంలో రైతు వేదికలో జరిగిన సమావేశంలో రైతులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం దరఖాస్తులు చేసుకున్న రైతుల నుండి పాత్రలను తీసుకున్నారు.

## వారసత్వంగా రావాల్సిన భూమి మాయమైంది



**గండీడ్ మేజర్‌న్యూస్:** వారసత్వంగా రావాల్సిన భూమిని అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసుకున్న వారిపై వారికి సహకరించిన రెవెన్యూ అధికారులపై చర్యలు తీసుకోవాలని బాధిత రైతు దొడ్డే కృష్ణయ్య ఎమ్మార్వో నాగలక్ష్మి కి ఫిర్యాదు చేశారు. పెద్దవార్వాల్ రెవెన్యూ గ్రామ శివారులోని సర్వేనెంబర్ 175/1లో 4 ఎకరాల 11 గుంటల భూమి మా అమ్మ రాములమ్మ పేరున ఉండేది మా అమ్మ చనిపోయిన తర్వాత 20 జూలై 2018 న విరసత్ చేసుకొని ప్రోసిడింగు తీసుకున్నానని.కానీ ఆ భూమిని ఆన్లైన్ చేయకపోవడంతో ఎమ్మార్వో కార్యాలయ సిబ్బంది అక్రమంగా వేరే వాళ్ళకి రిజిస్ట్రేషన్ చేయడం ఏమిటి అని బాధిత రైతు ఆవేదన చెందారు.మా తాత హన్మయ్య నుంచి మా అమ్మ పేరున మార్చుకున్న భూమి మా అమ్మ తర్వాత వారసత్వంగా రావాల్సిన భూమి నా పేరున రిజిస్ట్రేషన్ చేయాలని బాధిత రైతు గండీడ్ ఎమ్మార్వో నాగలక్ష్మిని కలిసి ఫిర్యాదు చేశారు.ఈ కార్యక్రమంలో వివేకానంద్, మోహన్ నాయక్,రమేష్ నాయక్,తదితరులు పాల్గొన్నారు.

## విగ్రహాలు ధ్వంసం చేసిన వ్యక్తులను మీడియా ముందు ప్రవేశపెట్టాలి

### - బజరంగ్ దళ్ రాష్ట్ర కన్వీనర్ శివరాములు



**మక్తల్ మేజర్ న్యూస్ :** పట్టణంలో గత కొన్ని రోజుల కింద జరిగిన సంఘటనలో వినాయక విగ్రహాల ధ్వంసం చేసిన వ్యక్తులకు సహకరించిన వ్యక్తులను కూడ గుర్తించి అతి తొందరలోనే వాళ్లపై కేసులు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని బజరంగ్ దళ్ రాష్ట్ర కన్వీనర్ శివరాములు అన్నారు. పడమటి ఆంజనేయ స్వామి ఆలయంలో బజరంగ్ దళ్ కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిథిగా శివ రాములు హాజరై మాట్లాడుతూ విగ్రహాలను ధ్వంసం చేసిన వ్యక్తులను మీడియా ముందుకు ప్రవేశపెట్టాలని లేని యెడల రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమాల్లో పాలమూరు జిల్లా నగర విశ్వహిందూ పరిషత్ కార్యదర్శి నరేందర్, లక్ష్మీనారాయణ, బజరంగ్ దళ్ విభాగ్ కన్వీనర్ గడ్డం రమేష్, జిల్లా కార్యదర్శి సురేష్. నారాయణపేట జిల్లా బజరంగ్ దళ్ ప్రముఖ్ శ్రావణ్,వాకిటి రమేష్, పసుపుల భీమేష్, రాహుల్,నరేష్, మూర్తి, రామాంజనేయులు, నాగరాజు, అమ్రేష్, శ్రీను, చీరాల రామాధవ్, మంజునాథ్, సోమనాథ్, అభిషేక్ తదితరులు పాల్గొన్నారు.

## కోస్గి మండల కేంద్రంలో బాలికల కళాశాల వసతి గృహము ఏర్పాటు ఏర్పాటు చేయాలి




**కోస్గి మేజర్ న్యూస్:** ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్నం భోజనం పథకాన్ని అమలు చేస్తూ పెండింగ్ స్కాలర్షిప్,ఫీజ్ రియంబర్స్మెంట్ విడుదల చేసి, కోస్గి మండల కేంద్రంలో బాలికల కళాశాల వసతి గృహము ఏర్పాటు ఏర్పాటు చేయలనీ పిడిఎస్ యు జిల్లా అధ్యక్షుడు సాయికుమార్ డిమాండ్ చేశారు. నారాయణపేట జిల్లా కోస్గి మండల కేంద్రంలో విద్యార్థులతో (పిడిఎస్ యు) ఆధ్వర్యంలో శివాజీ చౌరస్తా నుంచి తహసీల్దారు కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే విద్య రంగ సమస్యలు పరిష్కరిస్తామని గతంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ ఇవ్వడం జరిగిందన్నారు. నేటికీ విద్య రంగం పట్ల గత ప్రభుత్వం మాదిరిగానే నిర్లక్ష్యం వహిస్తూ విద్య రంగానికి తక్కువ నిధులు కేటాయించడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని అన్నారు.తక్షణమే విద్య రంగానికి 30% నిధులు కేటాయించాలి.పెండింగ్ లో ఉన్న 8000 కోట్లకు పైగా స్కాలర్షిప్ ,ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను విడుదల చేయాలని డిమాండు చేశారు.ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్నం భోజనం పథకాన్ని అమలు,కోస్గి మండల కేంద్రంలో బాలికల కళాశాల వసతి గృహం ను ఏర్పాటు చేయాలన్నారు.ప్రతి గ్రామానికి విద్యార్థుల సంఖ్య అనుగుణంగా ఆర్టీసీ బస్సులను నడిపించాలన్నారు. చదువుకుంటున్న ప్రతి విద్యార్థికి ఫ్రీ బస్సు పాసులు ఇవ్వాలి.ప్రైవేట్ , కార్పొరేట్ విద్యా సంస్థలలో అధిక ఫీజులను అరికట్టాలి.విద్యాకు చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలి. ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్నం భోజనంలో నాణ్యత పాటించి ,పాఠశాలలో మౌలిక వసతులు కల్పించాలి. ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలి.సంక్షేమ హాస్టల్స్ సమస్యలు పరిష్కరించాలి. ఫీ రే ఎంబర్స్మెంట్,స్కాలర్ షిప్ లు 5000 నుండి 10000 దాకా పెంచాలి.ప్రైవేట్ కార్పొరేట్ విద్యా సంస్థలను స్థానిక అధికారులు విజిట్ చేయాలి.విద్య రంగాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తాము అని రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారూ. ఈ కార్యక్రమంలో ఎండి గౌస్, జిల్లా సహకార దర్శి వెంకటేష్ , జిల్లా నాయకులు విజయ్ ,మహేష్ , మహిపాల్ ,రాజు ,సురేష్ , శృతి , రాధిక , మౌనిక , నితిన్ , సచిన్ , ద్రోణ ,వెన్నెల , శివనిలా, సునీల్ వీరితోపాటు విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రభుత్వంపై తప్పుడు ఆరోపణలు తగవు : కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు బంగారి పర్వతాలు



**బిజినాపల్లి మేజర్ న్యూస్:** టిఆర్ఎస్ నాయకుల పదవులు పోయి దాదాపు సంవత్సరం కావస్తున్నా ఇంకా భ్రమలోనే ఉన్నారని మతిభ్రమించి అధికార పార్టీ నాయకుల పైన నోరు జారుతున్నారని డిసిసి జిల్లా ఉపాధ్యక్షులు బంగారు పర్వతాలు విమర్శించారు గురువారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ టిఆర్ఎస్ పార్టీ కి ప్రజలు చెంపపెట్టు తీర్పు ఇచ్చినా గాని బి ఆర్ ఎస్, నాయకులు ఇంకా అధికారంలో మేమే ఉన్నామని ఫీలింగ్ తో అధికారంలో ఉన్న కాంగ్రెస్ మంత్రులపై, నాలేడ్జ్ లేదు అనడం ఎంత వరకు సబబు, అని అన్నారు ప్రభుత్వ నాయకులపై అడ్డగోలు విమర్శలు చేయడం తగదని హెచ్చరించారుమీ ప్రభుత్వం పది సంవత్సరాల పరిపాలనలో ఇచ్చిన ఏ ఒక్క వాగ్దానాన్ని అమలు చేయకపోగా కమిషన్ల పేరుతో, కోట్లు సంపాదించుకున్న మీరు మా ప్రభుత్వంపై విమర్శలు చేయడం సిగ్గుచేటు అవినీతి ,అక్రమాలు చేసేది మీ బి ఆర్ ఎస్ పార్టీ కె దక్కింది, మీ చోట మోటా గల్లీ లీడర్లు ఏడు నెలల కాంగ్రెస్ ప్రభుత్వాన్ని, విమర్శించడం తగదన్నారు, అధికారంలోకి వచ్చిన తక్కువ సమయంలోనే ప్రజలకు ఇస్తా అన్న రుణమాఫీ కానీ, ఉచిత బస్సు సౌకర్యం, జీరో కరెంట్ బిల్లు, 500 కే సిలిండర్, 10 లక్షల ఆరోగ్యశ్రీ, ఉద్యోగాలు ఇలా ఇచ్చిన వాగ్దానాలు అమలు చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకి దక్కింది అని అన్నారు ఈ కార్యక్రమంలో బిజినాపల్లి మండల అధ్యక్షులు మిద్దె రాములు, జిల్లా ఉపాధ్యక్షులు ముక్తార్, సింగిల్ విండో చైర్మన్ వెంకటస్వామి, మాజీ సర్పంచి అమృతారెడ్డి, మైనార్టీ జనరల్ సెక్రెటరీ నజీర్, ఉప సర్పంచి వెంకటస్వామి, సీనియర్ నాయకులు రామకృష్ణ, కత్తె ఈశ్వర్, సైదులు, తదితర నాయకులు పాల్గొన్నారు.

## వినియోగదారులకు మెరుగైన సేవలు అందించాలి - నాగర్ కర్నూల్ జిల్లా ఎస్ఈ లీలావతి



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** విద్యుత్ వినియోగదారులకు మెరుగైన విద్యుత్ సేవలు అందించాలని జిల్లా ఎస్ఈ లీలావతి తెలిపారు. గురువారం మునిసిపాలిటీ పరిధిలోని హరిహర టౌన్షిప్ లో స్థానిక ఏ ఈ శ్రీనివాస్ నాయక్, సిబ్బందితో కలిసి ఆమె పర్యటించారు. ఈ సందర్భంగా కాలనీవాసులతో మాట్లాడి విద్యుత్ సమస్యలు ఏమైనా ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు, అనంతరం ఎస్ఈ లీలావతి మాట్లాడుతూ విద్యుత్ సమస్యలు ఉంటే వెంబడే విద్యుత్ శాఖ అధికారులకు తెలుపాలని సూచించారు, స్థానిక సిబ్బంది మీ సమస్యను పరిష్కరించకుంటే సమస్యను మా దృష్టికి తీసుకురావాలని ఆమె కాలనీవాసులకు తెలిపారు. విద్యుత్ సరఫరా లో సమస్య వచ్చినప్పుడు స్థానిక సిబ్బంది వెంటనే స్పందించి సమస్యను పరిష్కరించాలని సిబ్బందికి సూచించారు, కాలనీలో పలు విద్యుత్ లైన్లు సక్రమంగా లేకపోవడం వల్ల అప్పుడప్పుడు సమస్యలు వస్తున్నాయని అదనంగా స్తంభం పాతాలని స్థానికులు సూచించగా ఆమె వెంటనే స్పందించి సమస్యలను వెంటనే పరిష్కరించాలని స్థానిక ఏఈకి ఆదేశించారు. విధుల పట్ల ఎవరు నిర్లక్ష్యం వహించరాదన్నారు, ఆమె వెంట విద్యుత్ అధికారులు సిబ్బంది తదితరులు ఉన్నారు.

## గ్రామాల్లో నెలకొన్న సమస్యలు వెంటనే పరిష్కరించాలి : సిపిఎం పార్టీ మండల నాయకులు



**తెలకపల్లి మేజర్ న్యూస్ :** వివిధ గ్రామాల్లో నెలకొన్న అనేక సమస్యలను వెంటనే పరిష్కరించాలని గురువారం నాడు తెలకపల్లి మండల కమిటీ తాసిల్దార్ పాండు నాయక వినతిపత్రం ఇవ్వడం ఇచ్చారు ఈ సందర్భంగా మండల కార్యదర్శి నందిపేట భాస్కర్ మాట్లాడుతూ సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో మండలంలోని పెద్దూరు బొపెల్లి గడ్డంపల్లి కారువంగ గ్రామాల్లోని ప్రజా సమస్యల యాత్ర ద్వారా సర్వే నిర్వహించారు వివిధ గ్రామాల్లో అనేక సమస్యలు గుర్తించడం జరిగిందని అన్నారు మండల కేంద్రంలోని నాలుగో వార్డ్ లో గత రెండు సంవత్సరాల నుండి అండర్ డ్రైనేజ్ సక్రమంగా లేకపోవడంతో ఇండ్లలో సిసి రోడ్లపై చేరడంతో క్రిమి కీటకాలు చేరి ప్రజలకుఅంటువ్యాధులు వ్యాప్తిస్తాయన్నారు వివిధ గ్రామాల్లో ప్రధానమైనటువంటి సమస్యలు బొప్పల్లి పెద్దూరు కారణంగా గడ్డంపల్లి గ్రామాల్లో అండర్ డ్రైనేజీలు లేకపోవడంతో ఇళ్ళ మధ్యన్నే మురుగు కుంటలు ఏర్పడ్డాయని వీధిలైట్ల సమస్య నిర్వహణ సక్రమంగా లేకపోవడంతో రాత్రి వేళలో విష సర్పాలన బారినపడి ప్రమాదాలు సంభవిస్తాయని ప్రజలు భయాందోళనకు గురవుతారని సిసి రోడ్ల నిర్మాణం అంతంత మాత్రమే ఉన్న ప్రభుత్వాలు అధికారులు నామమాత్రానికి నిధులు కేటాయిస్తూ గొప్పలు చెప్పుకుంటున్నాయని విమర్శించారు కారు వంగ గ్రామపంచాయతీ పరిధిలోని ఆపిటేషన్ నందిపేటకు వెళ్లే లింకు రోడ్డు ఆక్రమణకు గురైన రోడ్డుకు సర్వే నిర్వహించి హద్దులు ఏర్పాటు చేసి వీటి రోడ్డు నిర్మాణం పూర్తయ్యేలా తగు చర్యలు తీసుకోవాలని తాసిల్దార్ ను కోరారు నిరుపేదలైన పేద ప్రజలకు నేటికీ ఊరికి గుడిసెలే దిక్కయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు బడ్జెట్ కేటాయింపులో ఉన్న గ్రామాల్లోని దళిత కాలనీలో అభివృద్ధి మరుగున పడిందన్నారు చిన్న గ్రామాలైన దళిత కుటుంబాలు నివాస ప్రాంతాలకు బీటీ రోడ్లు లేకపోవడం విడ్డూరంగా ఉందన్నారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దళితులను ఉద్ధరిస్తున్నామని ఓట్లు దండుకోవడం తప్ప మరేమీ లేదని ఇద్దేవా వేశారు ప్రభుత్వాలు మారిన దారి తెలియక కొద్దిగా ఉన్న నిరుపేద కుటుంబాలకు కొత్తగా పెళ్లిళ్లు చేసుకున్న కుటుంబాలకు రేషన్ కార్డులు లేక ఉన్నకారులకు పిల్లల పేర్లు నమోదు కాక ఎన్నో అవస్థలకు పడుతున్న ప్రభుత్వాలు అధికారులు విఫలమయ్యారన్నారు సమస్యల పరిష్కారంలో అధికారులు ప్రజాప్రతినిధులు చొరవ తీసుకోవాలని పరిష్కరించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో మండల నాయకులు కాశన్న సభ్యులు చిన్నరాయుడు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ఏఎస్‌పై శిక్షణ



**జడ్చర్ల మేజర్‌న్యూస్:** నేషనల్ అచీవ్ మెంట్ సర్వే పరీక్ష నేపథ్యంలో గురువారం బాదేపల్లి జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ఒక్క రోజు శిక్షణ నిర్వహించారు. జగదీశ్వర్ రెడ్డి, వెంకటయ్య, లోక్య నాయక్ రీసోర్స్ పర్సన్ లుగా వ్యవహరించిన ఈ శిక్షణ కార్యక్రమంలో మండల విద్యాధికారి మంజులా దేవి మాట్లాడుతూ సెప్టెంబర్ నెల నిర్వహించేటువంటి సామర్థ్య పరీక్షలలో విద్యార్థులకు అవగాహన కల్పించాలని, రాష్ట్రస్థాయి కంటే ఎక్కువ ప్రమాణాలను సాధించాల్సిన అవసరం ఉందని తెలియజేశారు. కార్యక్రమంలో ఎంఎన్ఓ జగదీష్, మండలంలోని కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు చంద్రకళ, లక్ష్మీ, అనంతప్ప, శ్రీనివాసులు, వెంకట్ రెడ్డి పాల్గొన్నారు.

## మండల ప్రెస్ క్లబ్ నూతన అధ్యక్షుని ఎన్నిక



**వంగూరు మేజర్‌న్యూస్:** మండల నూతన ప్రెస్ క్లబ్ అధ్యక్షునిగా వెలుగు దినపత్రిక విలేకరి వగ్గు నారాయణను పాత్రికేయులు ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా నారాయణను స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ శాలువాతో సన్మానించి అభినందించారు. వివిధ పార్టీల నాయకులు అధికారులు శ్రేయోభిలాషులు పత్రికా మిత్రులు హృదయపూర్వక అభినందనలు తెలిపారు. నూతనంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షునిగా ఎన్నికైన సందర్భంగా గురువారం నారాయణ మాట్లాడుతూ పత్రికా విలేకరుల సమస్యల పరిష్కారం కోసం పనిచేస్తానన్నారు.

## మహిళా సంక్షేమానికి కాంగ్రెస్ పెద్దపీట : మఖ్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

**మక్తల్ మేజర్ న్యూస్ :** మహిళలకు కాంగ్రెస్ ప్రభుత్వం పెద్ద పీట వేసిందని, అందుకే అధికారంలోకి వచ్చిన వెంటనే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యంను సీయం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం అందుబాటులోకి తీసుకువచ్చిందని మఖ్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అన్నారు. సీయం రేవంత్ రెడ్డి మహిళలను అగౌరవపరిచారని బీఆర్ఎస్ పార్టీ చేస్తున్న ప్రయత్నాలను ఎవరూ నమ్మే పరిస్థితి లేదన్నారు. సబితా ఇంద్రారెడ్డి, సునీతా లక్ష్మారెడ్డి లను మంత్రులుగా చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందని అన్నారు. టీఆర్ఎస్ హయాంలో తొలి టర్మ్ లో మంత్రి వర్గంలో ఒక్క మహిళకూ స్థానం కల్పించలేదని, మహిళా కమిషన్ చైర్మన్ పదవిని సైతం చాలా రోజులు ఖాళీగా ఉంచిన చరిత్ర బీఆర్ఎస్ పార్టీది అన్నారు. అసెంబ్లీలో కీలక అంశాలపై చర్చ జరుగుతుంటే తమ తప్పిదాలు ఎక్కడ బయటపడుతాయోనని పక్కదారి పట్టించే చర్యలు చేపడుతున్నారని, ప్రజలు అంతా గమనిస్తున్నారని అన్నారు. మహిళా సంక్షేమం కోసం పాటుపడే ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు. మహిళలు కాంగ్రెస్ పార్టీకే అండగా నిలిచారని తేల్చి చెప్పారు.

## డిగ్రీ పీజీ కోర్సులలో ప్రవేశాలు ప్రారంభం

**మహబూబ్‌నగర్ మేజర్‌న్యూస్:** డా.బిఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయంలో 2024- 25 విద్యా సంవత్సరానికిగాను డిగ్రీ,పిజి కోర్సులలో ప్రవేశాలు అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని ప్రభుత్వ ఎంవీఎస్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కే పద్మావతి, రీజినల్ కోఆర్డినేటర్ డాక్టర్ జి.సత్యనారాయణ గౌడ్ గురువారం నాడు ఓ ప్రకటనలో తెలిపారు .డిగ్రీలో బిఏ బీకాం, బీఎస్సీ, తెలుగు, ఇంగ్లీషు, ఉర్దూ మీడియం లో చేరడానికి అవకాశమని తెలుపారు. పీజీలో ఎంఏ, ఎం కం, ఎంఎస్సీ-మ్యాథ్స్ కోర్సులలో చేరడానికి విద్యార్థులకు ప్రవేశానికి దరఖాస్తు చేసుకోవచ్చు. ఈ అవకాశం ఆగస్టు 18 వరకు మాత్రమే ఉంటుందని తెలిపారు .విద్యార్థులు ఆన్లైన్ సెంటర్లలో దరఖాస్తు చేసుకొని విద్యార్థులు ఎంచుకున్న స్టడీ సెంటర్లను సంప్రదించాలని తెలిపారు. పూర్తి సమాచారం కొరకు వర్సిటీ వెబ్సైట్ ను గాని, 7382929609 నంబర్కు ఫోన్ ద్వారా పూర్తి సమాచారం పొందవచ్చు.

## రిపోర్టర్ రాధాకృష్ణ తండ్రి మృతికి నివాళులర్పించిన జిల్లెల్ల ఆదిత్య రెడ్డి

**గోపాలపేట మేజర్ న్యూస్ :** గోపాలపేట మండల రిపోర్టర్ గా పనిచేస్తున్న రాధాకృష్ణ తండ్రి మృతి చెందడంతో ఏఐపిసి కోఆర్డినేటర్ డాక్టర్ జిల్లెల్ల ఆదిత్య రెడ్డి మండల పరిధిలోని పోలికే పాడు గ్రామానికి వెళ్లి నివాళులర్పిస్తూ కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ రెడ్డి పెబ్బేరు మండల అధ్యక్షులు ఎద్దుల విజయ వర్ధన్ రెడ్డి సహదేవుడు తదితరులున్నారు.

# తండ్రి అటెండర్... కొడుకు డాక్టర్...

**- అక్క చివరి కోరిక మేరకే డాక్టర్ అయ్యా... - వైద్య సేవలో ఉత్తమ అవార్డులు**

**- వైద్య మరియుఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సుధాకర్ లాల్**



**నాగర్‌కర్నూల్, మేజర్ న్యూస్:** ఒక మారుమూల గ్రామంలో నిరుపేద కుటుంబంలో పుట్టి ఎన్నో కష్టాలు ఎదుర్కొని కష్టపడి చదివి డాక్టర్ అయ్యి సొంత గ్రామంలో నే ప్రజలకు సేవలు అందించి తన తండ్రి అటెండర్ గా పని చేస్తున్న ప్రభుత్వ ఆసుపత్రిలోనే డాక్టర్ గా పనిచేసి, అంచలంచలుగా ఎదుగుతూ... తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక నూతన జిల్లాగా ఏర్పడిన నాగర్కర్నూల్ జిల్లాకు మొదటి జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారిగా బాధ్యతలు స్వీకరించి జిల్లాను వైద్య ఆరోగ్య రంగంలో అగ్రగామిగా నిలుపేందుకు ఆహర్నిషాలు శ్రమించి ఎన్నో అవార్డులు పొందడమే కాకుండా జిల్లాను మొదటి స్థానంలో నిలుపేందుకు కృషి చేసిన వ్యక్తి డాక్టర్ సుధాకర్ లాల్. ఆయన నాగర్‌కర్నూల్ నుండి శేర్లింగంపల్లి కి బదిలీ అయి వెళుతున్న సందర్భంగా సూర్య పత్రికతో తన అనుభవాలను పంచుకున్నాడు.. గిరిజన గ్రామం,తండ్రి అటెండర్ తల్లి కూలి పని ఒక నిరుపేద కుటుంబంలో పుట్టి ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటూ సెలవు దొరికినప్పుడల్లా కూలి పని చేస్తూ తల్లిదండ్రులకు సహాయపడుతూ కష్టపడి చదువుకోవడం జరిగిందన్నారు. అక్క చివరి కోరిక మేరకు డాక్టర్ కావాలనే ఉద్దేశంతో చదువును ఎక్కడ నిర్లక్ష్యం చేయకుండా కష్టపడి చదవడంతో డాక్టర్ కావడం జరిగిందన్నారు. డాక్టర్ అయ్యాక పేద ప్రజలకు ఆరోగ్య సేవలు ఎంతో అవసరమని తన తండ్రి అటెండర్ గా పనిచేస్తున్న ప్రభుత్వ ఆసుపత్రిలోనే డాక్టర్ గా నియమితులై ఎంతోమంది పేద ప్రజలకు సేవలందించామన్నారు. తెలంగాణ రాష్ట్రంలో నూతనంగా ఏర్పడిన నాగర్కర్నూల్ జిల్లా కు మొదటి జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారిగా బాధ్యతలు స్వీకరించి జిల్లాను ఆరోగ్య రంగంలో మొదటి స్థానంలో ఉంచడానికి ఆరోగ్యశాఖ అధికారులను కిందిస్థాయి ఉద్యోగులను సమన్వయపరుస్తూ గ్రామాల్లో ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా చేయడం జరిగిందన్నారు. 2017 తట్టు, రూబెల్లా వ్యాక్సిన్ నమోదులో రాష్ట్రస్థాయిలో నాగర్ కర్నూల్ జిల్లాను ప్రథమ స్థానంలో నిలపడంలో ముఖ్యపాత్ర పోషించినందుకు తెలంగాణ రాష్ట్ర స్థాయి ఉత్తమ జిల్లా అధికారిగా అప్పటి జిల్లా ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు చేతుల మీదుగా ఇన్సెంటివ్ అవార్డు అందుకోవడం జరిగిందన్నారు. అదేవిధంగా 2018 వైద్య సేవలో అందించిన విశేష కృషికి మలేషియా కీర్తి రత్న అవార్డుతో సత్కరించడం జరిగిందని తెలిపారు.

- 2023లో ఆజాదిక అమృత్ మహోత్సవాల్లో మన జిల్లా కు మొదటి స్థానం రావడంతో అప్పటి రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీష్ రావు చేతుల మీదుగా అవార్డు అందుకోవడం జరిగిందన్నారు. రెడ్ క్రాస్ చైర్మన్ గా ఉత్తమ సేవలందించినందుకు గాను రాష్ట్ర గవర్నర్ చే మూడుసార్లు సేవా అవార్డు, గోల్డ్ మెడల్స్ అందుకోవడం జరిగిందని తెలిపారు. కరోనా కాలంలో ప్రజలకు అందుబాటులో ఉంటూ డాక్టర్లను మరియు కిందిస్థాయి ఉద్యోగులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ప్రజలకు కావలసిన వ్యాక్సిన్ను, మందులు ఎప్పటికప్పుడు అందే విధంగా చూస్తూ ప్రజలకు ఉత్తమ సేవలు అందిస్తూ ఎంతోమంది ప్రాణాలను కాపాడడం జరిగిందన్నారు. ఉద్యోగంలో బదిలీ తప్పనిసరి అయి వెళ్తున్నానని నాగర్ కర్నూల్ జిల్లా ప్రజలు, వైద్య బృందం తనను ఆదరించిన విధానాన్ని ఎప్పటికీ మర్చిపోలేనని ఈ సందర్భంగా తెలియజేశారు.

## సొంత స్థలానికి నోచుకోని పశువుల సంత





**మిడ్జిల్ మేజర్ న్యూస్ :** ప్రతి గురువారం నిర్వహించి సంతకు నియోజకవర్గా నలుమూల నుండి కాకుండా రంగారెడ్డి నాగర్ కర్నూల్ వనపర్తి షాద్నగర్ నుంచి కూడా క్రయవిక్రయదారులు పెద్ద ఎత్తున వస్తుంటారు ఈసంత ద్వారా మిడ్జిల్ గ్రామపంచాయతీకి ఏటా 10 లక్షల నుంచి 15 లక్షల వరకు ఆదాయం వస్తుంది కానీ సంతకు సొంత స్థలాన్ని ఏర్పాటు చేసి వసతులు కల్పించడానికి మిడ్జిల్ అధికారులు పట్టించుకోవడం లేదు దీంతో క్రయ విక్రయదారులు ఇబ్బందులు పడుతున్నారు ప్రస్తుతం పశువుల సంతతి తగ్గుతుండడానికి తోడు స్థానిక మార్కెట్లు వసతులు లేకపోవడంతో దూరప్రాంతాల విక్రయదారులు క్రమంగా రావడం లేదు అధికారులు కల్పించుకొని సంతలకు స్థలాన్ని ఏర్పాటు చేయాలని ఎంపీ ఓ జగదీష్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీవో మాట్లాడుతూ మండల కేంద్రంలో పశువుల మేకల గొర్రెల సంతకు స్థలం లేకపోవడం వాస్తవమేనని సొంత స్థలం లేక ప్లాట్ లలో నిర్వహిస్తున్నారు. పై అధికారులతో మాట్లాడి పశువుల మేకల గొర్రెల సంతకు స్థలం ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని వారు తెలిపారు.

## భీమా కాల్వను పరిశీలించిన అధికారులు..



**వీపనగండ్ల, మేజర్ న్యూస్:** శ్రీరంగాపూర్ రిజర్వాయర్‌లో పుష్కలంగా నీరు ఉన్న బీమా ఫేస్-1లో డి-23కల్వకు నీటిని వదలకపోవడంతో కల్వరాల గ్రామ కాంగ్రెస్ నాయకులు మంత్రి జూపల్లి కృష్ణారావును ఇటీవల కలిసి నీటిని కాల్వకు వదిలేలా చూడాలని కోరారు. అబ్కారి శాఖ మంత్రి జూపల్లి ఆదేశాల మేరకు గురువారం బీమా ఈఈ కేశవరావు. డిఈ కిరణ్ కుమార్ డి 23కాల్వను సందర్శించడం జరిగింది. ఇప్పటికే గోపల్దిన్నె రిజర్వాయర్ పరిధిలోని ఆయకట్టు రైతులకు సకాలంలో జూరాల కల్వలకు నీటిని వదలడంతో రైతులు వారినాట్లు వేసుకుంటున్నారని భీమా ఈఈ దృష్టికి నాయకులు వెంకట్రాజయ్య. చక్ర వెంకటేష్ తీసుకెళ్లారు. బీమా కాల్వకు పదిహేను రోజుల క్రితమే నీటిని వదిలామని పూర్తిస్థాయిలో నీరు చివరి వరకు రాకపోవడానికి కారణం ఏంటని ఎఈ దేవరాజును ఈఈ అడుగడం జరిగింది. బిసిరెడ్డిపల్లి పుల్గజర్ల గ్రామాల మధ్యలో ఒకచోట కాల్వలో రాళ్లు ఎత్తుపల్లాలుగా ఉండడంతో పాటు జమ్ము ఎపుగా పెరగడం వల్ల నీరు ముందుకు రాలేదని గుర్తించిన అధికారులు తక్షణమే డి 23కాల్వకు నీటిని పూర్తి స్థాయిలో పారెలా చూసి ఆయకట్టు రైతులకు ఇబ్బంది కలుగకుండా చూస్తామని ఈఈ అన్నారు. వదిలిన సాగునీటిని వృధా చేయకుండా వినియోగించుకోవాలని అధికారులు ఆయకట్టు రైతులకు సూచించారు. అధికారులు భాద్యతతో కాల్వలను పర్యవేక్షణ చేసి ఉంటే సకాలంలో వారినట్లు వేసుకొనేవారమని ఆయకట్టు గ్రామల రైతులు అంటున్నారు. ఇకనైనా తక్షణమే కాల్వకు నీరు వదిలేలా చూడాలని రైతులు అధికారులను కోరడం జరిగింది.పరిశీలన కార్యక్రమంలో నాయకులు. రైతులు తిరుపతయ్య. అఖిల్. నరసింహ. చిన్నవెంకటయ్య. మద్దిలేటి పాల్గొన్నారు.

## కలెక్టర్ ఆదర్శ సురభికి ఘనంగా సన్మానం



**గోపాలపేట మేజర్ న్యూస్ :** వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి ని గోపాల్పేట మండలం తాడపత్రి గ్రామ మాజీ సర్పంచ్ జోగు శాంతన్న వనపర్తి కలెక్టరేట్లో శాలువా కప్పి సన్మానించారు వనపర్తి జిల్లా అభివృద్ధి పథంలో నడిపించేందుకు యువ అధికారి రావడం మా జిల్లా ప్రజల అదృష్టమని శాంతన్న కొనియాడారు డాక్టర్ భగవంతు జిల్లా ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ సభ్యులు గంధం నాగరాజు తెలంగాణ రాష్ట్ర జానపద కళాకారుల సంఘం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ స్వామి లేబర్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు సోదరుల రమేష్ నాయకులు కోటయ్య సురేష్ చెన్నయ్య ఎలిషా బాల వర్ధన్ చంద్రకాంత్ రమేష్ తదితరులున్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం : జేకే ట్రస్ట్



**నవాబ్ పేట మేజర్ న్యూస్:** గురువారం ఉదయం అనారోగ్యంతో జోగు బుచ్చయ్య మరణించడంతో జేకే ట్రస్ట్ చైర్మన్ లు విషయం తెలుసుకున్న వెంటనే పేద కుటుంబం అని అంత్యక్రియలకు గాను కుటుంబ సభ్యులకు జేకే ట్రస్ట్ చైర్మన్ లు నర్సింహా చారి సుధాకర్ చారి 5000 ఐదు వేల రూపాయలను ఆ కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం చేశారు.ఆ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో పుట్టి ఆంజనేయులు జోగు కేశవులు కారోబార్ జోగు లక్ష్మయ్య కొత్తరాములు బోడుక బాలయ్య జోగునరసింహులు, మహమ్మద్ ఖాదర్ బొక్క హనుమంతు జోగు లాలు జానకిరాములు, ఆనంద్ చారి ముష్టి రాములు గుడిసె బుచ్చయ్య పాల్గొన్నారు వారి ఆత్మకు శాంతి చేకూర్చాలని

## ఉపాధ్యాయుల జీవితాల్లో వెలుగులు నింపిన సీఎం - ఆల్ మేవా రాష్ట్ర అధ్యక్షుడు ఫారుఖ్ హుస్సేన్

**పాలమూరు మేజర్ న్యూస్ :** గత 9 ఏళ్లుగా పెండింగ్ లో ఉన్న ఉపాధ్యాయ పదొన్నతులు, బదిలీలు అత్యంత పారదర్శకంగా చేపట్టి ఉపాధ్యాయుల జీవితాల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెలుగులు నింపారని ఆల్ మైనార్టీ ఎంప్లాయిస్ వర్కర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు షేక్ ఫారుఖ్ హుస్సేన్ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. ఉపాధ్యాయుల కృతజ్ఞత సభలో ముఖ్య అతిధిగా పాల్గొంటున్న సీఎం రేవంత్ రెడ్డి గత రెండేళ్లుగా పెండింగ్ లో ఉన్న ఉద్యోగుల బిల్లులు, 4 డీఏలు, పీఆర్సీ ప్రకటించి ఆర్థికంగా ఆదుకోవాలని ఫారూఖ్ హుస్సేన్ విజ్ఞప్తి చేశారు.

## ఆర్థిక సాయం అందజేసిన గౌడ సంఘం సభ్యులు



**శ్రీరంగాపూర్ మేజర్ న్యూస్ :** శ్రీరంగాపూర్ మండలం కేంద్రంలో రాజన్న గౌడ్ అనారోగ్యంతో నిన్న మరణించడం జరిగినది. అట్టి విషయం తెలుసుకున్న శ్రీరంగాపూర్ గౌడ సంఘం అధ్యక్షుడు నీరుగంటి వెంకటేష్ గౌడ్ మరియు గౌరవ అధ్యక్షులు నర్సన్ గౌడ్ ప్రధాన కార్యదర్శి మేఘనాథ్ గౌడ్, మండల ఉపాధ్యక్షుడు మధుమోహన్ గౌడ్ ఆధ్వర్యంలో రాజన్న భార్యకు 6500 రూపాయలను ఆర్థిక సాయం అందజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో వెంకటాపూర్ శ్రీరంగాపూర్ కంబాలాపూర్ గౌడ సంఘ సభ్యుల అందరూ కలిసి ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసిన ఎమ్మెల్యే మేఘారెడ్డి



**పెద్దమందడి, మేజర్ న్యూస్ :** పెద్దమందడి మండలంలోని పామిరెడ్డిపల్లి గ్రామ పంచాయతీలో మధిర బోడన్నా తండ్రి ఎర్రన్న అనారోగ్యంతో మృతి చెందాడు. ఈ విషయాన్ని కార్యకర్తల ద్వారా తెలుసుకున్న వనపర్తి శాసన సభ్యులు తూడి మేఘారెడ్డి బాధిత కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపి, దహన సంస్కారాల నిమిత్తం రూ. 5వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఆర్థిక సాయం అందజేసిన వారిలో శ్రీశైలం ,మాజీ సర్పంచ్ లు తిక్కన్న, సిదయ్య, లక్ష్మారెడ్డి ,వెంకటయ్య ,నరేష్ ,కృష్ణయ్య, షోకత్ తదితరులు ఉన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన మాజీ వైస్ ఎంపీపీ



**మదనాపురం, మేజర్ న్యూస్ :** మదనాపురం మండలం దంతనూర్ గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ కార్యకర్త ధారమోని బోరింగ్ బాలన్న అనారోగ్యంతో మృతి చెందడంతో మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి ఆదేశం మేరకు మాజీ వైస్ ఎంపీపీ మూలమల్ల యాదమ్మ మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి, బీఆర్ఎస్ పార్టీ నుండి రూ.5వేలు ఆర్థిక సహాయం అందజేశారు. మృతుని కుటుంబాన్ని పరామర్శించిన వారిలో పీఏసీఎస్ వైస్ చైర్మన్ చీర్ల శ్రీనివాసులు, మాజీ సర్పంచ్ శ్రావణి జమ్ములు, ఎన్.కృష్ణయ్య, డి.శాంతన్న, డి.బాయికాడి బాలన్న, కె.ఆంజనేయులు గౌడ్,డి.నరసింహ, ప్రభాకర్ సాగర్, నర్సింహారెడ్డి, పాండు, డెక్కు కురుమన్న, హరిజను శాంతన్న, ఎన్.వెంకటి, వేముల శ్రీనివాసులు,డి.రాములు , దంతనూరు గ్రామ పెద్దలు ఉన్నారు.

# కోర్టు ఏర్పాటుకు భవనాలు పరిశీలించిన జిల్లా జడ్జి





**మఖ్తల్ మేజర్ న్యూస్ :** పట్టణానికి మంజూరైన జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ఏర్పాటులో భాగంగా అనువైన భవనాల కోసం జిల్లా ప్రధాన న్యాయమూర్తి, ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ కోర్టు జడ్జి మహ్మద్ అబ్దుల్ రఫీ, సీనియర్ సివిల్ జడ్జి శ్రీనివాస్ గురువారం భవనాలను పరిశీలించారు. బస్టాండ్ సమీపంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం, మండల మహిళా సమాఖ్య కార్యాలయాలను మొత్తం పరిశీలించారు. కోర్టు ఏర్పాటు కోసం రెండు భవనాలు అనువుగా ఉన్నాయని, త్వరలో నిర్ణయం తీసుకుని వీలైనంత తొందరలో కోర్టు ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అనంతరం మఖ్తల్ ప్రాంత న్యాయవాదులు.. జిల్లా జడ్జిలను శాలువా, పూలమాలలతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో నేతలు లక్ష్మారెడ్డి, చంద్రకాంత్ గౌడ్, గణేశ్ కుమార్, న్యాయవాదులు దత్తాత్రేయ, ఆడెం శ్రీనివాస్, రుమాండ్ల రాజశేఖర్, విజయకుమార్ రెడ్డి, రామ్మోహన్, సూర్య ప్రకాష్, రంకుల ఆనంద్, మహేష్, ఇతర న్యాయవాదులు పాల్గొన్నారు.

## తల్లిపాలు బిడ్డకు అమృతం లాంటిది : ఐసిడిఎస్ సూపర్వైజర్ విజయలక్ష్మి






**లింగాల, మేజర్ న్యూస్:** అమ్మ పాలలో వ్యాధి నిరోధక శక్తి ఉంటుంది కాబట్టి తల్లిపాలు బిడ్డకు అమృతం లాంటిదని ఐసిడిఎస్ సూపర్వైజర్ విజయలక్ష్మి అన్నారు. మండల పరిధిలోని రాయవరం గ్రామంలో తల్లిపాల వారోత్సవాలను ఆమె ప్రారంభించారు. రాయవరం అంబటిపల్లి, గ్రామాలలో తల్లిపాల విశిష్టతపై అవగాహన ర్యాలీలు నిర్వహించారు. అంగన్వాడిలో 3 నుంచి 5 సంవత్సరాల చిన్నారులకు పూర్వ ప్రాథమిక విద్య అందించడం జరుగుతుందని దీన్ని సద్వినియోగపరుచుకుంటూ పిల్లలను చేర్పించి వారి బంగారు భవిష్యత్తుకు పునాది వేయాలని కోరారు. కార్యక్రమంలో అంగన్వాడీ విషయాలు మంజుల, లలిత, జయమ్మ, ఆశా కార్యకర్త భాగ్యమ్మ తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్ట్ మధు సూధన్ రెడ్డి పై అక్రమ కేసులు ఎత్తి వేయాలి

## - జిల్లా ఎస్పీకి వినతి పత్రం అందించిన ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు

**నాగర్‌కర్నూల్, మేజర్ న్యూస్:** నాగర్ కర్నూల్ జిల్లా బిజినేపల్లి మండల ఓ పత్రిక రిపోర్టర్ మధు సూధన్ రెడ్డి పై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలని కోరుతూజిల్లా ఎస్పీకి జర్నలిస్టులు గురువారం వినతిపత్రం అందించారు. కక్ష సాధింపుగా అక్రమ కేసులు పెట్టించారని అట్టి కేసులను ఎత్తివేయాలని నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రానికి చెందిన ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు, ఫోటో,వీడియో జర్నలిస్టులు జిల్లాఎస్పీ వైభవ్ గైక్వాడ్ రఘునాథ్ కు వినతిపత్రం అందించి ఈ సంఘటనకు సంబంధించిన పలు అంశాలను చర్చించారు. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి.వెల్గొండ గ్రామానికి చెందిన ఓ మహిళను పావుగా చేసుకుని కొందరు వ్యక్తులు మధుసూదన్ రెడ్డి పై కక్ష సాధింపుతో పోలీసులకు ఫిర్యాదు చేయించి అక్రమ కేసు బనాయించారని ఎస్పి దృష్టికి తీసుకొచ్చారు.జర్నలిస్టుగా అతను వార్తలు రాయడాన్ని కొందరు జీర్ణించుకోలేక తప్పుడు కేసులు పెట్టించారనీ వారు పేర్కొన్నారు. అత్యాచారయత్నం,ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులు బిజినెపల్లి పోలీస్ స్టేషన్ లో నమోదు చేయించారని ఎస్పీకి తెలిపారు. ఆ మహిళ ఫిర్యాదు చేసిన రోజు గ్రామస్తులతో కలిసి మధుసూదన్ రెడ్డి గ్రామంలోనే ఉన్నాడని ఆయన దృష్టికి తీసుకువచ్చారు. జర్నలిస్టు మధుసూదన్ రెడ్డికి మద్దతుగా వేల్గొండ గ్రామస్తులు అందరూ బిజినపల్లిలో ఆందోళన చేసిన విషయం ఎస్పీ దృష్టికి తీసుకొచ్చారు. కక్ష సాధింపు తో అక్రమంగా మధుసూదన్ రెడ్డి పై పెట్టిన కేసులు తొలగించాలని కోరుతూ ఎస్పీకి వినతిపత్రం అందించారు. ఎస్పీని కలిసి వినతిపత్రం అందించిన వారిలో సీనియర్ జర్నలిస్టులు అబ్దుల్లా ఖాన్, కందికొండ మోహన్, జెమినీ సురేష్, హౌదేకార్ ఉమాశంకర్, పుట్టపాగ వెంకటస్వామి, చంద్రశేఖర రావు, ఖానాపురం ప్రదీప్, రాజేష్ గౌడ్, కొండకింది మాధవరెడ్డి, ఏటిగడ్డ వెంకటేష్, మహమ్మద్ సాజిద్, సత్యం, బాలస్వామి, మహమ్మద్ సాదిక్, నేతాజీ గౌడ్, సుధాకర్ రెడ్డి, రామకృష్ణ, మహమ్మద్ ఇర్ఫాన్, మహమ్మద్ రియాజ్, మహమ్మద్ వసీం లతో పాటు ఫోటో జర్నలిస్ట్ వీరేందర్ గౌడ్ లతోపాటు ప్రింట్,ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు, ఫోటో వీడియో జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు.

# బదిలీపై రావాలనుకుంటున్న ఆ అధికారికి పోస్టింగ్ ఇవ్వద్దు



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్ :** జిల్లా శిశు సంక్షేమ శాఖలో అనేక అక్రమాలకు అవినీతికి పాల్పడిన గత శిశు సంక్షేమ జిల్లా అధికారి వేణుగోపాలరావు మళ్లీ బదిలీపై నారాయణపేట జిల్లాకు రావాలనుకుంటున్నారని అందుకోసం శాఖ పరంగా పైరవీలు నడిపిస్తున్నారని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు మోహన్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ గురువారము ఏవో సుజాత గారికి వినతి పత్రం అందజేశారు . అవినీతికి ,అక్రమాలకు అనేక ఆరోపణలు వచ్చిన గతంలో ఉన్న శిశు సంక్షేమ అధికారిగా పనిచేసిన వేణుగోపాలరావు రాజకీయ పలుకుబడతో అధికారుల అండతో ఆయన అరాచకానికి అడ్డు లేకుండా పోయిందని అన్నారు. అధికారి మళ్ళీ నారాయణ పేట జిల్లాకు వస్తే మన జిల్లాకు చెడ్డ పేరు వస్తుందని తెలిపారు.ఆయనగారు గజిటెడ్ హెూదా లేకున్నా జిల్లా అధికారి హెూదాకట్టబెట్టారని తేలిపారు ఆయనపై వచ్చిన అనేక రకాల ఆరోపణలు బహిరంగంగా పత్రికలలో వచ్చినాయి అని వాటన్నిటిని తమరికి అందజేస్తున్నామని తెలిపారు . కావున తమరు పరిశీలించి అవినీతి అక్రమాలకు కేరాఫ్‌గా ఉన్న వేణుగోపాలరావు గారికి ఎట్టి పరిస్థితుల్లో పోస్టింగ్ ఇవ్వొద్దని తెలిపారు. దీనికి స్పందించిన ఎఓ కలెక్టర్ దృష్టికి తీసుకుపోతాని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు భాను ,రాకేష్ పాల్గొన్నారు.

## స్వర్గీయ జయరాములు అతిథి గృహాన్ని పునరుద్ధరించాలి - అఖిలపక్ష ఐక్యవేదిక నాయకులు



**వనపర్తి టౌన్, మేజర్‌న్యూస్:** కీర్తిశేషులు స్వర్గీయ జయరాములు అతిథి గృహాన్ని పునరుద్ధరించాలని అఖిలపక్ష ఐక్యవేదిక నాయకులు పేర్కొన్నారు. గురువారం పంచాయతీరాజ్ గెస్ట్ హౌస్ (ఆఫీస్) దగ్గర ఆ శాఖ ఎస్ఈతో మాట్లాడి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఐక్యవేదిక అధ్యక్షులు సతీష్ యాదవ్ మాట్లాడుతూ వనపర్తి తాలూకాగా ఉన్నప్పుడు స్వర్గీయ కీర్తిశేషులు జయరాములు స్మారకార్థం నిర్మించిన పంచాయతీ రాజ్ అతిథి గృహాన్ని వనపర్తి జిల్లా అయిన తర్వాత ఆఫీసుల కొరతతో కలెక్టర్ నివాస భవనానికి కేటాయించడం జరిగిందని, అప్పటి ప్రజాప్రతినిధులు కలెక్టర్ బంగ్లా కట్టిన తర్వాత మళ్లీ అతిథి గృహానికి కేటాయించడం జరుగుతుందని చెప్పడంతో ప్రజలు ఓకే చెప్పారని, కానీ కలెక్టర్ ఇక్కడి నుండి ఖాళీ చేసిన వెంటనే అతిథి గృహానికి కేటాయించకుండా పంచాయతీరాజ్ ఎస్. ఈ ఆఫీసుగా దీన్ని మార్చడం జరిగిందని ఆయన తెలిపారు. ఒక బీసీ ఎమ్మెల్యే పేరు మీద కట్టిన ఈ భవనాన్ని ఆయన పేరు మీదనే ఉంచకుండా కుట్రతో ఆయన పేరును చెరిపి వేశారని దీనిపై పలు మార్లు ఐక్యవేదిక అక్షేపించిందని తెలిపారు. కాంగ్రెస్ ఎమ్మెల్యే అయిన జయ రాములు అతిథి గృహాన్ని ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం చిన్న చూపు చూస్తుందని దానికి కారణం అందరూ అగ్రవర్ణాల నాయకులే ఉండడం వల్ల వారికి కొందరు భజన చేస్తూ పాట పాడుతూ చరిత్రను రూపు మాపాలని చూస్తున్నారని, ప్రజలు వ్యక్తులపై కోపం ఉండదని , వ్యవస్థలో చేసే అవినీతి అక్రమాలపైనే కోపం ఉంటుందని కనుక ప్రజల ఆగ్రహానికి గురికాకూడదని, పరోక్షంగా ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షుడు సతీష్ యాదవ్, టిడిపి రాష్ట్ర నాయకులు కొత్తగొల్ల శంకర్, నాయకులు గౌనికాడి యాదయ్య, బొడ్డుపల్లి సతీష్, శివకుమార్, రాములు, రమేష్ పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ ఆధ్వర్యంలో నిరసన

## - సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం చేసిన బీఆర్ఎస్ నాయకులు














**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ :** అసెంబ్లీ సాక్షిగా మహిళా శాసన సభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి ని మహిళలను నమ్ముకుంటే ముంచుతారని, బతుకు బస్ స్టాండ్ అవుతుందని అవమానకరంగా మాట్లాడి మహిళలను కించపరిచిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే క్షమాపణ చెప్పాలని బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. గురువారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో సి.ఎం దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ కార్యక్రమంలో మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్, యువత అధ్యక్షులు సూర్యవంశం గిరి, విద్యార్థి జిల్లా అధ్యక్షులు హేమంత్ ముదిరాజ్, బాగ్యరాజ్, నందిమల్ల సుబ్బు, అలీమ్, రామస్వామి, వడ్రాల రమేష్ పాల్గొన్నారు. - రాజీవ్ చౌరస్తాలో నిరసన : సి.ఎం.రేవంత్ రెడ్డి మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డికి క్షమాపణ చెప్పాలని పట్టణ అధ్యక్షులు పి.రమేష్ గౌడ్ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు.ఈ కార్ర్యమంలో జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్, జిల్లా అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్, గంధం పరంజ్యోతి, కౌన్సిలర్ కంచె రవి, నాగన్న యాదవ్, ప్రేమ్ నాథ్ రెడ్డి, మాణిక్యం, మహేశ్వర్ రెడ్డి, రాజవర్దన్ రెడ్డి , మహిళా నాయకురాలు మాజీ కౌన్సిలర్ జములమ్మ, సర్పంచ్ శారద, మధులత, కవిత నాయక్, ఉమా, యుగంధర్ రెడ్డి, జోహెబ్ హుస్సేన్, చిట్యాల రాము, డ్యానియల్, బాబు నాయక్, సిరివాటి శంకర్, శిరిగిరి మన్నెం, గంధం విజయ్, పాషా, ఆరీఫ్, అఖిలేందర్, తోట శ్రీను తదితరులు పాల్గొన్నారు.

**గోపాలపేట మేజర్ న్యూస్ :** గోపాలపేట మండల కేంద్రంలోని బస్టాండ్ దగ్గర బి ఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా చేపట్టి అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దగ్ధం చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళా ఎమ్మెల్యే ను అవమానపరిచిన రేవంత్ రెడ్డి భట్టి విక్రమార్కులు వెంటనే క్షమాపణ చెప్పాలని తన మాటలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు చర్చతో సంబంధం లేకుండా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా జోక్యం చేసుకొని విషయాన్ని పక్కదారి పట్టిస్తూ తెలంగాణ సమాజం నివ్వరపోయే విధంగా అసెంబ్లీలో సీనియర్ మహిళ ఎమ్మెల్యే పైన రేవంత్ రెడ్డి భట్టి విక్రమార్కులు అనుచిత వ్యాఖ్యలు చేయడం ఎంతవరకు సమంజసం అని అన్నారు ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు బాలరాజు టిఆర్ఎస్ నాయకులు శ్రావణ్ కుమార్ మాజీ ఎంపీపీ సంధ్య తిరుపతయాదవ్ మాజీ వైస్ ఎంపీపీ శేఖర్ మాజీ కోఆప్షన్ సభ్యుడు పద్మ కేతమ్మ వెంకటమ్మ రాజేష్ చారి యాదగిరి మన్యం నాయక్ రాజేష్ గౌడ్ సురేందర్ శేశి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి నారాయణరావు తిరుపతయ్య గౌడ్ లక్ష్మయ్య కావలి కృష్ణయ్య మల్లేష్ బాబు ఎద్దుల గోపాల్ ఈశ్వరయ్య రవి వడ్డే గోపాల్ రాజు జహంగీర్ గాజుల శ్రీనివాసులు వెంకటయ్య బోడి శీను స్వామి నరేష్ నాయక్ రాంబాబు యే సబ్ బాలాజీ తదితరులున్నారు.

**కోస్గి మేజర్‌న్యూస్:** ప్రతిపక్ష మహిళా ఎమ్మెల్యేల పట్ల ముఖ్యమంత్రి మాట్లాడిన మాటలు సరికాదని టిఆర్ఎస్ నేతలు ఆరోపిస్తున్నారు. బుధవారం శాసనసభలో జరిగిన సమావేశాల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి టిఆర్ఎస్ ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి పట్ల మాట్లాడిన మాటలు మహిళా లోకాన్ని కించపరిచే విధంగా ఉన్నాయని ఆరోపిస్తూ ముఖ్యమంత్రి దిష్టిబొమ్మ దహనానికి గురువారం పిలుపునిచ్చారు. స్థానిక శివాజీ చౌరస్తాలో ముఖ్యమంత్రి దిష్టిబొమ్మను దగ్ధం చేస్తుండగా స్థానిక పోలీసులు అడ్డుకుని దిష్టిబొమ్మను అక్కడి నుండి తరలించారు. సందర్భంగా టిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ మహిళా ఎమ్మెల్యేల పట్ల ముఖ్యమంత్రి మాటలు సమర్ధనీయం కావని, ముఖ్యమంత్రి సబితా ఇంద్రారెడ్డికి క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో పరిపాలన పై దృష్టి పెట్టకుండా శాసనసభలు ప్రతిపక్ష ఎమ్మెల్యేలను టార్గెట్ చేస్తూ మాట్లాడుతున్నారని అన్నారు. సందర్భంగా బి ఆర్ఎస్ నాయకులు శ్యాసం రామకృష్ణ, వెంకట నర్సింలు, జనార్దన్ రెడ్డి, మోహన్ గౌడ్, కోనేరు సాయప్ప, చైతన్య గౌడ్, బెజ్జు నీలప్ప, హనుమంతు తదితరులు ఉన్నారు.

### సీఎం రేవంత్ రెడ్డి క్షమాపణ చెప్పాలి : మాజీ ఎంపీపీ సుదర్శన్

**మిడ్జిల్ మెజర్ న్యూస్ :** రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాజీమంత్రి సబితా ఇంద్రారెడ్డిని అవమానిస్తూ చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకొని మహిళలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తూ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మాజీ మంత్రి హరీష్ రావు మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు గురువారం టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి తన వ్యాఖ్యలను ఉపసంహరించుకొని తెలంగాణ ఆడబిడ్డలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయలేక ప్రతిపక్ష నాయకులను కించపరిచే విధంగా మాట్లాడటం సిగ్గుచేటన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ జిల్లా నాయకులు బాల్ రెడ్డి మాజీ ఎంపీపీ సుదర్శన్ నాయకులు బాలు శ్రీనివాస్ గౌడ్ ప్రతాప్ రెడ్డి సుకుమార్ జగన్ గౌడ్ రాఘవేందర్ నామని శ్రీనివాస్ నర్సింలు గోపాల్ రవీంద్ర వరుణ్ ఆయా గ్రామాల నుండి చేసిన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

### సీయం రేవంత్ రెడ్డి మహిళలకు క్షమాపణ చెప్పాలి

#### - మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పి నరసింహ గౌడ్

**మక్తల్ మేజర్ న్యూస్ :** అసెంబ్లీలో బిఆర్ఎస్ పార్టీ మహిళా ఎమ్మెల్యేలపై రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యానాలను వెంటనే ఉపసంహరించుకుని వారికి బేసరత్తుగా క్షమాపణ చెప్పాలని మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పి నరసింహ గౌడ్ డిమాండ్ చేశారు గురువారం రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు జుట్ల చిన్న హనుమంతు మక్తల్ మున్సిపాలిటీ కౌన్సిలర్లు అన్వర్ హుస్సేన్ మొగిలప్ప జగ్గలి రాములు మాగనూర్ మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ఎల్లారెడ్డి అనుగొండ మాజీ సర్పంచ్ కొత్త కాపు గోవర్ధన్ రెడ్డి బిఆర్ఎస్ సీనియర్ నాయకులు నరసింహ రెడ్డి కుమ్మరి రవి జుట్ల శంకరు ఉన్నేకారి రాజు అశోక్ కుమార్ గౌడ్ శివారెడ్డి జుట్ల సాగర్ ఎలిగండ్ల బాలప్ప గుడిగండ్ల అనిల్ కుమార్ శ్రావణ్ కుమార్ మహిముదు మానాన్ రషీద్ తదితరులు పాల్గొన్నారు.

**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** గత నెల 31న జరిగిన అసెంబ్లీ సమావేశాలలో బిఆర్ఎస్ మహిళా ఎమ్మెల్యేల పై అసభ్యకర పదజాలంతో రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి విమర్శలు చేశారని వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తూ బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇచ్చిన పిలుపు మేరకు కల్వకుర్తి పట్టణంలోని పాలమూరు చౌరస్తాలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు, అనంతరం ప్రధాన రహదారిపై బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు, వాహనాలకు అంతరాయం కావడంతో పోలీసులు జోక్యం చేసుకొని నిరసనకారులను చదరగొట్టారు, ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సత్యం, మండల పార్టీ అధ్యక్షుడు విజయ్ గౌడ్, నాయకులు సూర్య ప్రకాష్ రావు, గోవర్ధన్, బిఆర్ఎస్వి కల్వకుర్తి అధ్యక్షుడు దారమోని గణేష్, డొక్క లింగం, వట్టెపు కిషోర్, అల్లుడు కృష్ణ, తాళ్ల సురేష్, తహెర్ అలి, షహీద్, జంగయ్య, ఉన్నారు.

**ఐజ మేజర్ న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గం ఐజ మండల కేంద్రంలో సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం చేసే సమయంలో అక్రమంగా బీఆర్ఎస్వి జోగులాంబ గద్వాల జిల్లా కోఆర్డినేటర్ కురువ పల్లయ్య ను మరియు అలంపూర్ నియోజకవర్గం నాయకురాలు ప్రేమలత ను అరెస్టు చేసిన ఐజ మండల ఎస్సై విజయ్ భాస్కర్ మరియు పోలీసులు నిన్న అసెంబ్లీలో మహిళా ఎమ్మెల్యేలను ఉద్దేశిస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడిన మాటలు యావత్ మహిళా సమాజాన్ని కించపరిచాయని బీఆర్ఎస్వి జోగులాంబ గద్వాల జిల్లా కో- ఆర్డినేటర్ కురువ పల్లయ్య అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీ సాక్షిగా మహిళా ఎమ్మెల్యేలకుక్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రేవంత్ రెడ్డికి గుణపాఠం తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు చిన్న, రాజు, తదితరులు పాల్గొన్నారు.

**నారాయణపేట టౌన్, మేజర్ న్యూస్:** బుధవారం జరిగిన శాసన సభలో బీఆర్ఎస్ మహిళా శాసన సభ్యుల పై ముఖ్యమంత్రి చేసిన అనుచిత వాఖ్యలకు నిరసనగా, సీఎం వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తూ నారాయణపేట జిల్లా కేంద్రం సత్యనరాయణ చౌరస్తాలో దిష్టిబొమ్మల దహనం చేశారు. ఇట్టి కార్యక్రమములో బిఆర్ఎస్ పట్టణ బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

**కోయిల్‌కొండా మేజర్‌న్యూస్:** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీలో మహిళలపై చేసిన వాఖ్యలపై నిరసనగా గురువారం మండల కేంద్రమైన కోయిలకొండ వివేకానంద చౌరస్తాలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బి.కృష్ణయ్య ఆధ్వర్యంలో మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ముఖ్యమంత్రి హెూదాలో ఉండి బిఆర్ఎస్ పార్టీ మహిళా ఎమ్మెల్యేలపై లేనిపోని ఆరోపణలు చేయడం సమంజసం కాదని ఆయన మండిపడ్డారు. మహిళలకు వెంటనే క్షమాపణ చెప్పాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి విజయభాస్కర్ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు సంగ నో నిపల్లి శ్రీనివాస్ రెడ్డి, నారాయణ గౌడ్, శ్రీనివాసులు, ఖా జా ,అంజనేయులు యాదవ్ , నాగేష్, వెంకట్ నాయక్, రాము నాయక్, చోటు, ఆమనాత్ ఖాన్, హప్పి, నరేష్ పాల్గొన్నారు.

**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** నిండు అసెంబ్లీ సభలో మహిళల పట్ల సిఎం, డిప్యూటీ సిఎంల వ్యాఖ్యలు మహిళల కు అత్యంత అవమానకరంగా ఉన్నాయని వెంటనే క్షమాపణ చెప్పాలని మాజీ జడ్పీటీసీ, జిల్లా బిఆర్ఎస్ నాయకులు బాసు శ్యామల, హనుమంతు నాయుడు డిమాండ్ చేశారు. గురువారం తెలంగాణా రాష్ట్ర బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని కృష్ణవేణి చౌక్ లో సీఎం రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మను దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు నాగర్ దొడ్డి వెంకట రాములు, అంగడి బసవరాజు, మోనేష్, తిరుమలేష్ నాయుడు, రాజు నాయుడు, బాసు గోపాల్, టవర్ ముక్బాల్, తప్పెట్ల మోరుసు తిమ్మప్ప, గట్టు మాజీ ఎంపిటిసి రాము, బోజ్జయ్య, ముని, హుస్సేన్, గట్టు వెంకటేష్, కంగారు తిమ్మప్ప, ప్రహ్లాద్, అన్వార్, గోపి, లోకేష్, వీరేష్, బలిగెర ఏసన్న, దోర్నాల వీరేష్, పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

**మహబూబ్ నగర్, మేజర్ న్యూస్:** అసెంబ్లీ లో మహిళా ప్రజాప్రతినిధుల పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలని నిరసిస్తూ మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని తెలంగణ కూడలిలో భారత రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేసారు. కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ నర్సింహులు,ముడా మాజీ చైర్మన్ గంజి వెంకన్న, పార్టీ పట్టణ అధ్యక్షులు శివరాజ్, కౌన్సిలర్ లు వనజ, గణేష్, మున్సిపల్ కో ఆప్షన్ సభ్యురాలు జ్యోతి, మహిళ నాయకురాళ్లు గాయత్రి, వసుందర , సీనియర్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, నవకాంత్, సాయిలు, సుధాకర్, ప్రభాకర్, చారి, ప్రతాపనాయక్, భాస్కర్, మహి తదితరులు పాల్గొన్నారు. అక్కలను నమ్ముకుంటే బతుకు బస్టాండ్ అవుతుందని ముఖ్యమంత్రి స్థాయి వ్యక్తి మాట్లాడటం సరికాదని అన్నారు. ఈ అవమానం కేవలం సబితక్కకు, సునీతక్కకు జరిగింది కాదని.. తెలంగాణ ఆడబిడ్డలు అందరి పట్ల జరిగిన అవమానమన్నారు. ఇద్దరూ మహిళా నేతలు కష్టపడి ప్రజల మధ్యలో తిరిగి నేతలైన గొప్ప ఆడబిడ్డలు అన్నారు. ప్రజల దీవెనలు కార్యకర్తల ఆశీర్వాదంతో గెలిచి వచ్చినవారని చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లెక్కన పార్టీలు మారి పదవులు తెచ్చుకున్న వాళ్ళు కారని.. ఈ విషయాన్ని ఆయన గుర్తించాలని కోరారు. ఏ మొహం పెట్టుకుని వచ్చినవని ఉపముఖ్యమంత్రి అనడం కూడా సరికాదని అన్నారు. .వెంటనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేసారు.

## బుద్ధారం చెరువును సందర్శించిన మండల కాంగ్రెస్ నాయకులు



**పెద్దమందడి, మేజర్ న్యూస్ :** వనపర్తి జిల్లా పెద్దమందడి మండలానికి బుద్ధారం చెరువు నుండి సాగు నీరు అందించేందుకు ఎమ్మెల్యే మేఘా రెడ్డి ఆదేశాల ప్రకారం బుద్ధారం బ్రాంచ్ కెనాల్‌ను సందర్శించి కెనాల్ ద్వారా పెద్దమందడి మండలానికి సంబంధించిన రైతులకు సాగునీరు అందించేందుకు కసరత్తు చేస్తున్నామని మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ రామకృష్ణారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రఘు ప్రసాద్ ,వెల్టూరు మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ రామచంద్రయ్య గౌడ్, మాజీ జడ్పిటిసి వెంకటస్వామి, ఎస్ఎంసి చైర్మన్ టైలర్ రవి టిఎంఆర్ నాయకులు రాఘవేందర్ ,మాజీ సర్పంచ్ సతీష్ పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్తున్న కానిస్టేబుళ్లకు సన్మానం చేస్తున్న ఎస్ఐ రాజశేఖర్



**చారకొండ, :** మండలంలోని పోలీస్ స్టేషన్లో కానిస్టేబుల్ గా విధులు నిర్వహించి బదిలిపై వెళ్తున్న కానిస్టేబుల్స్ (పీసీ)లు రేణయ్య ఆరుణచలం, బాస్కరచారిలను గురువారం ఎస్ఐ రాజశేఖర్ ఆధ్వర్యంలో వారికి శాలువ, పూలమాలలతో ఘనంగా సన్మానం చేశారు. కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్స్ శ్రీనివాసులు, శ్రీశైలం, నాగయ్య తిరుమల్రావు. పీసీలు మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## నరేష్ గౌడ్ అంతిమయాత్రలో పాల్గొన్న మాజీ మంత్రి



**మహబూబ్ నగర్ ,మేజర్ న్యూస్:** బీఆర్ఎస్ పార్టీ కార్యకర్త, మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ అభిమాని నరేష్ గౌడ్ అంతిమ యాత్రలో మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు. చిన్నదర్పల్లి వద్ద బుధవారం అర్ధరాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో హన్వాడ మండలం పెద్దదర్పల్లి కి చెందిన నరేష్ గౌడ్ మృతి చెందారు. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ గురువారం హైదరాబాద్ నుంచి నేరుగా ఆయన నివాసానికి చేరుకొని నివాళు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులని పరామర్శించారు. కుటుంబానికి పూర్తి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.

## వెంకటాయపల్లిలో రంగనాయక స్వామి దేవాలయం నూతన కమిటీ ఎన్నిక



**దేవరకద్ర మేజర్ న్యూస్ :** దేవరకద్ర మండలం వెంకటాయపల్లి గ్రామంలో గ్రామ పెద్దల యువకుల ఆదర్వంలో గురువారం నాడు శ్రీ రంగనాయక స్వామి దేవస్థానం నూతన కమిటీ ఏర్పాటు చేశారు.ఈ కమిటీ గౌరవ అధ్యక్షులు.చాకుల నారాయణ .కమిటీ చైర్మన్ గా బంగారి నరసింహసాగర్ ,వైస్ చైర్మన్ గా కావలి ఆంజనేయులు,ప్రధాన కార్యదర్శిగా కురువ శివ, కార్యదర్శిగా కుమ్మరి సత్యాన్న కార్వ నిర్వహక కార్యదర్శిగా సుదర్శన్ గౌడ్ ,చంద్రశేఖర్ సహాయ కార్యదర్శి మణి ప్రసాద్ ,భవాని శంకర్,మ్యదరి ఆంజనేయులు, రంగన్న కోశాధికారిగా భీమ్ రెడ్డి,ప్రచార కార్యదర్శి గానరసింహ చారి ఈసీ మెంబర్స్ గా విశ్వేశ్వర్ రెడ్డి, బండ ఆంజనేయులు, గొల్ల గోపాల్, కుర్వ మోహన్,శక్కేరి పాపన్న, బుడి జంగల రంగయ్య ,సాకలి రామంజి , వడ్డే కేశవులు,ఎరుకలి వెంకటేష్, మంగలి సత్యాన్న ను గ్రామ పెద్దలుఎన్నుకున్నారు. అదేవిదంగాగౌరవ సలహాదారులు గా మాజీ ఎంపిపి భారతి రెడ్డి మాజీ సర్పంచ్ లు సక్కేరి ఆంజనేయులు ఈడిగి రంగయ్య గౌడ్ తో పాటు నక్క రఘు ను నూతన కమిటీ సభ్యులు ప్రతిపాదించారు. ఇలా ఎన్నుకోవడం జరిగిందని గ్రామస్తులు గ్రామ పెద్దలు తెలిపారు.

# జిల్లాలో 46 మంది బాల కార్మికులకు విముక్తి

### - అన్ని శాఖల సమన్వయంతో ఆపరేషన్ ముస్కాన్-10 విజయవంతం - జిల్లా ఎస్పీ రావుల గిరిధర్

**వనపర్తి క్రైమ్, మేజర్ న్యూస్ :** బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించడానికి సంవత్సరంలో రెండు సార్లు ఆపరేషన్ స్మైల్, ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమాలను నిర్వహించి తప్పిపోయిన బాలలను గుర్తించి వారి తల్లిదండ్రుల వద్దకు చేర్చడానికి జిల్లా వ్యాప్తంగా ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమం అన్ని శాఖల సమన్వయంతో విజయవంతంగా నిర్వహించడం జరిగిందని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ పేర్కొన్నారు. ఆపరేషన్ ముస్కాన్ విజయవంతం కోసం జిల్లా పరిధిలో ఒక సబ్- ఇన్స్పెక్టర్, ముగ్గురు కానిస్టేబుల్స్, ఒక మహిళ కానిస్టేబుల్ ను ప్రత్యేకంగా కేటాయించి చైల్డ్ లైన్ తో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి ప్రభుత్వేతర స్వచ్ఛంద సంస్థలను గుర్తించి విస్తృతంగా తనిఖీలు నిర్వహించడం జరిగిందన్నారు. ఇందులో భాగంగా ఈ సంవత్సరం జులై 1 నుండి 31 వరకు ఆపరేషన్ ముస్కాన్-10 కార్యక్రమాన్ని జిల్లా వ్యాప్తంగా నిర్వహించడం జరిగిందని, ఇందులో 46 మంది బాలకార్మికులను గుర్తించి చైల్డ్ వెల్ఫేర్ కమిటీ ముందు హాజరు పరచడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ బాలల హక్కులను కాపాడాల్సిన బాధ్యత మానందరిపైనా ఉన్నదని, బాల కార్మిక వ్యవస్థ నిర్మలన కోసం బాధ్యతాయుతంగా కృషి చేయాలని కోరారు. బాలల హక్కులను, బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించడానికి ఆపరేషన్ స్మైల్, మరియు ముస్కాన్ కార్యక్రమాలను నిరంతరం నిర్వహించడం జరుగుతుందని అలాగే ఎవరైనా బాలలను పనిలో పెట్టుకున్న, ఎక్కడైనా పనిచేసిన, తప్పిపోయిన వదిలివేయబడిన బాలల సమాచారం తెలిసిన వెంటనే డయల్ 100 కి కాల్ చేసి పోలీసు వారికి సమాచారం ఇవ్వగలరని తెలిపారు. వనపర్తి జిల్లాలో రెండు కేసులు నమోదు చేయడం జరిగిందని, బాలకార్మికులుగా పెట్టుకున్న వారిపై కూడా చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు .పోలీసు శాఖతో కలిసి ఆపరేషన్ ముస్కాన్ విజయవంతం చేయడంలో కృషి చేసిన వివిధ శాఖల అధికారులను, సిబ్బందిని ఎస్పీ అభినందించారు.

## అస్తవ్యస్తంగా మారిన రోడ్లను వెంటనే మరమ్మతులు చేపట్టాలి

### - మాదిగ జాగృతి సంఘం సెంట్రల్ కమిటీ మెంబర్ రాధాకృష్ణ



**చారకొండ: మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో ప్రధాన రహదారి అస్తవ్యస్తంగా మారిందని వెంటనే మరమ్మతులు చేపట్టాలని మాదిగ జాగృతి సంఘం సెంట్రల్ కమిటీ మెంబర్ రాధాకృష్ణ, ధర్మ సమాజ్ పార్టీ నాయకులు అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల కేంద్రంలో ప్రధాన రహదారి మొత్తం పూర్తిగా ధ్వంసమయ్యాయని దానివల్ల ప్రజలు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారని వారు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. గుంతల మయంగా మారిన రోడ్డుకు మరమ్మత్తులు చేయించి వాహనదారులకు ఇబ్బందులు లేకుండా చూడాలని వారు కోరారు .అదే విధంగా వర్షాకాలంలో పిచ్చి మొక్కలు అన్ని గ్రామాలలో ఎక్కువయ్యాయని వాటి ద్వారా దోమలు పెరగడంతో ప్రజలకు వైరల్ ఫీవర్ బారిన పడి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. గ్రామాలలో పారిశుధ్యం పనులు చేపట్టాలని అన్నారు. వీటిని వెంటనే పరిష్కరించకపోతే ధర్మ సమాజ్ పార్టీ తరఫున రాస్తారోకోలు నిర్వహించి ప్రజలకు ఆరోగ్యాన్ని మంచి సౌకర్యవంతమైన మార్గానికి బాటలు వేస్తామని వారు డిమాండ్ చేశారు. అనంతరం గుంతలమ్మాయంగా మారిన రోడ్డు కు మరమ్మతులు గ్రామాల్లో పారిశుద్ధ్య పనులు చేపట్టే విధంగా చూడాలని తహసిల్దార్ కేసి ప్రమీలకు వినతి పత్రం అందజేశారు.కార్యక్రమంలో మాదిగ జాగృతి సంఘం సెంట్రల్ కమిటీ మెంబర్ రాధాకృష్ణ మహారాజ్ , మండల ధర్మ సమాజ్ పార్టీ నాయకులు మల్లేష్ , కొండల్, అయోధ్య, ఉదయ్ ,ప్రవీణ్, వెంకటయ్య విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## పోత పాలు వద్దు తల్లి పాలు ముద్దు : సూపర్వైజర్ మల్లమ్మ

### - ప్రైమరీ హెల్త్ సెంటర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రహమత్



**మహమ్మదాబాద్ మేజర్ న్యూస్ :** తల్లిపాలు అమృతం వంటిదని తల్లిపాలు తాగడం వల్ల తల్లికి బిడ్డకి (కంగారు మదర్ ) అనుబంధం ఏర్పడుతుందని తల్లిపాల ద్వారా అన్ని రకాల విటమిన్స్ బిడ్డ కు అంది ఎటువంటి రోగాల బరిన పడకుండా ఆరోగ్యంగా ఉంటారని మహమ్మదాబాద్ ప్రైమరీ హెల్త్ సెంటర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రహమత్ అన్నారు, మహమ్మదాబాద్ మండల కేంద్రంలోని అంగన్వాడి సెంటర్ (2) లో చంటి పిల్లల తల్లులతో గర్భిణీ స్త్రీలతో కలిసి తల్లిపాల వారోత్సవాల దినోత్సవాన్ని నిర్వహించిన అంగన్వాడి టీచర్ యం. ప్రియాంక, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మహమ్మదాబాద్ సెక్టర్ సూపర్వైజర్ మల్లమ్మ, ప్రైమరీ హెల్త్ సెంటర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రహమత్ మాట్లాడుతూ చంటి పిల్లల తల్లులు బిడ్డ పుట్టిన వెంబడే తల్లిపాలు అందించాలని పుట్టిన బిడ్డకు పోత పాల కంటే తల్లిపాలు వ్యాధి నిరోధక శక్తిని పెంచుతుందని ముర్రుపాలలో పోషకాలు మెండుగా ఉండి బిడ్డ ఎదుగుదలకు ఆరోగ్యానికి ఎంతో మంచిదని అన్నారు, పుట్టిన బిడ్డకు మలవిసర్జన జరిగిన జ్వరం వచ్చిన తల్లిపాలు ఇవ్వడం వల్ల వ్యాధి నిరోధక శక్తి పెరిగి బిడ్డ ఆరోగ్యంగా ఉంటాడని అన్నారు, తల్లులు బిడ్డకు 6 ఆరు నెలల పాటు పాలు ఇవ్వడం వల్ల రొమ్ము క్యాన్సర్ రాదని తల్లి ఆరోగ్యంగా ఉంటూ తల్లి బిడ్డ క్షేమంగా ఉంటారని అన్నారు, ఈ కార్యక్రమంలో ఆయా శివమ్మ , పాఠశాల విద్యార్థులు.చంటి పిల్లల తల్లిదండ్రులు గర్భిణీ స్త్రీలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## త్వరలోనే అర్హులందరికీ రేషన్ కార్డులు

### - రేషన్ కార్డుల జారీకి ఆమోదం తెలిపిన క్యాబినెట్ - వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి



**వనపర్తి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో రేషన్ కార్డు లేక నిరుపేదలు ఎంతగానో ఇబ్బందులు ఎదుర్కొన్నారని ఆ ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని నేడు అర్హులందరికీ రేషన్ కార్డుల పంపిణీకి కాంగ్రెస్ ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. గురువారం నిర్వహించిన క్యాబినెట్ సమావేశంలో రేషన్ కార్డుల పంపిణీకి వెంటనే చర్యలు చేపట్టేందుకు క్యాబినెట్ ఆమోదం తెలిపిందని ఆయన తెలిపారు. నిరుపేద కుటుంబాల్లో అతి కీలకంగా ఉపయోగపడే రేషన్ కార్డులు లేక చాలామంది ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారికి త్వరలోనే రేషన్ కార్డులు అందుతాయని ఆయన సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అమలు పరుస్తుందని ఎవరు ఎక్కడ కూడా నిరుత్సాహానికి గురి కాకూడదని అర్హులైన ప్రతి ఒక్కరికి కాంగ్రెస్ ప్రభుత్వ పథకాల ఫలాలు అందించేందుకు అహర్నిశలు శ్రమిస్తున్నామని ఆయన వివరించారు. అన్నదాతల నడ్డి విరిచేందుకు గత పాలకులు ప్రవేశపెట్టిన ధరణి పోర్టల్ పూర్తిస్థాయిలో ప్రక్షాళన చేసేందుకు భూమాతగా మారుస్తూ క్యాబినెట్ నిర్ణయం తీసుకుందని ఆయన వివరించారు. ఇకపై అన్నదాతల భూ సమస్యల పరిష్కారానికి ఎటువంటి ఇబ్బందులు లేకుండా పరిష్కరించుకోవచ్చునని ఆయన సూచించారు.

## పాఠశాల విద్యార్థులకు ఐరన్ టాబ్లెట్లు పంపిణీ



**దేవరకద్ర మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని గురువారం నాడు స్థానిక జడ్పీహెచ్ఎస్ బాయ్స్ బాలుర పాఠశాలలో చదువుకుంటున్నాటువంటి విద్యార్థులకు దేవరకద్ర వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ప్రతి విద్యార్థికి ఐరన్ మాత్రలను పంపిణీ చేయడం జరిగిందని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఉపాధ్యాయులు వైద్య బృందం ఆశ వర్కర్లు తెలిపారు.. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# సుప్రీంకోర్టు తీర్పుకు ఎమ్మార్పీఎస్ నాయకుల సంబరాలు

**నవాబ్ పేట మేజర్ న్యూస్ :** గురువారం అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుపై ఎంఆర్పీఎస్ మండల నాయకులు ఎస్సీ వర్గీకరణకు సుప్రీంకోర్టు అనుకూలమైన తీర్పు వచ్చినందుకు మండల కేంద్రములోని అంబేద్కర్ చౌరస్తాలో సంబరాలు నిర్వహిస్తూ ఒకరినొకరు సీట్లు తినిపించుకున్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మార్పీఎస్ నాయకులు కోస్గి ఆశన్న మాదిగ ఉషన్న మాదిగ ఎమ్మెస్ ఎఫ్ ఎమ్మార్పీఎస్ నాయకులు కోస్గి శంకర్ మాదిగ కొనింటి శ్రీను మాదిగ దయా పంతులపల్లి కోసిరాజు మాదిగ మొగుళ్లపల్లి కొంగళ్ళ సత్యం మాదిగ కోస్గి వెంకటయ్య మాదిగ మొగుళ్ళపల్లి పెద్ద వెంకట రాములు మాదిగ మ్యాతరి మధు మాదిగ శేఖర్ మాదిగ పోమల్ ప్రభు మాదిగ అరున్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

**మిడ్జిల్ మేజర్‌న్యూస్:** ఎస్సీ వర్గీకరణ పై సుప్రీం కోర్టు ధర్మాసనం తుది తీర్పు వర్గీకరణకు అనుకూలంగా రావడంతో మండల కేంద్రములో గురువారం ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు సురేష్ మాదిగ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి, మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం చేసి, బాణసంచా కాలుస్తూ, స్వీట్లు తినిపించుకోవడం జరిగింది. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు వాడియాల కృష్ణయ్య బరిగేలా బాలయ్య, విజయ్ కుమార్, సుదర్శన్, బాలు, భీమ్ రాజ్, గణేష్ మాదిగ వెంకటయ్య, సుకుమార్, రవీంద్ర, రవి, పరశురాం, రాజు, సురేష్ కుమార్, ప్రశాంత్ వంశీ,రాజు, ధనరాజ్, శివ, రాములు, భరత్, కుమార్, తదితరులు పాల్గొన్నారు.

**జడ్చర్ల మేజర్ న్యూస్ :** ఎస్సీ వర్గీకరణను సమర్థిస్తూ సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు నేపథ్యంలో జడ్చర్ల మండల కేంద్రంలో సంబరాలు మిన్నంటాయి. ఈ విజయానికి కారణమైన మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి ఉమ్మడి జిల్లా ఇన్చార్జి టైగర్ జంగయ్య మాదిగ, జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ కోడగల్ యాదయ్య మాదిగ,మాజీ ఎంపీటీసీ డి. కృష్ణయ్య,ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు దగ్గుల బాలరాజు మాదిగ, కరాటే శ్రీను మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు బచ్చుళ్ళ వినోద్ మాదిగ,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గోప్లపూర్ యాదయ్య, మోపతయ్య,ఎర్ర ఆనంద్,కావలి సత్యం మాదిగ, రామ్ మోహన్,గంగాపూర్ భీమ్ రాజ్, శ్రీధర్ మాదిగ, కిషోర్ మాదిగ, యాదయ్య,జహంగీర్ పాషా, నరిగే యాదయ్య, పెరుమాళ్ళ జంగయ్య, లల్లీ యాదయ్య,కృష్ణ మాదిగ, మాజీ సర్పంచ్ కృష్ణయ్య మాదిగ, అల్లాజీ, ఖాజా నవాజ్,బాలవర్ధన్ గౌడ్,బీసీ సేన కృష్ణ యాదవ్,రమేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

**ఎస్సీ, ఎస్టీ వర్గీకరణ పై సుప్రీంకోర్టు తీర్పు హర్షణయం**

**-ఎంఎస్ ఎఫ్ - కమలాకర్ మాదిగ, టైగర్ రాజు మాదిగ**

**మహబూబ్‌నగర్ మేజర్‌న్యూస్ :** మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ మహబూబ్నగర్ జిల్లా కమిటీ ,ఎం.ఆర్ పి ఎస్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో మాదిగల 30 సంవత్సరాల చిరకాల ఆకాంక్ష ఎస్సీ వర్గీకరణ సుప్రీంకోర్టు జడ్జిమెంట్ సందర్భంగా గురువారం జిల్లా కేంద్రంలో విజయోత్సవ సంబరాలలో అంబేద్కర్ చౌరస్తా నుండి బాబు జగ్జీవన్ రావ్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుధాకర్ మాదిగ, రాము మాదిగ, రాజు మాదిగ, సతీష్ మాదిగ, నాగేంద్ర మాదిగ, రాజశేఖర్ మాదిగ ఎమ్మార్పీఎస్, ఎమ్మెస్ జిల్లా కమిటీ నాయకులు పాల్గొన్నారు.

**అచ్చంపేట మేజర్ న్యూస్ :** ఎస్సీ వర్గీకరణ పై రాష్ట్రాలకు పూర్తి హక్కును కల్పిస్తూ సుప్రీంకోర్టు తీర్పు ఇవ్వటాన్ని స్వాగతిస్తూ ఎమ్మార్పీఎస్ నేతలు తమ హర్షం వ్యక్తం చేశారు. అచ్చంపేట పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో ఎమ్మార్పీఎస్ నేతలు కార్యకర్తలు చేరుకుని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా, రాష్ట్ర, నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

**అమ్రాబాద్ మేజర్‌న్యూస్:** బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి గంగిశెట్టి నాగరాజు నాగర్‌కర్నూల్ అమ్రాబాద్‌లో ఎమ్మార్పీఎస్ నాయకులు బిజెపి నాయకులకు స్వీట్స్ తినిపించుకుంటూ ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు గొలి రాజు, నోముల శంకర్ గౌడ్, నోముల శ్రీనివాస్ గౌడ్, శివాజీ నరేష్, చందులాల్ చౌహాన్, బొడ్డుపల్లి శ్రీనివాస్, శివ చంద్ర, రాం యాదవ్, అఖిల్ రెడ్డి, అమర్, రాము, ఎమ్మార్పీఎస్ నాయకులు ఆలేటీ బాలరాజు, కొయ్యాల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

**ఎస్సీ వర్గీకరణ పై సుప్రీంకోర్టు తీర్పు చారిత్రాత్మకం**

**ఎమ్మార్పీఎస్ మండల నాయకులు బంగారయ్య**

**లింగాల,మేజర్ న్యూస్ :** అణగారిన వర్గాల వైపు, పేద వర్గాల వైపు న్యాయం























నిలబడిందని, ఏనాటికైనా ధర్మమే గెలుస్తుందని ఎస్సీ వర్గీకరణ పై సుప్రీంకోర్టు ఇచ్చిన చారిత్రాత్మకమైన తీర్పు వల్ల నిరూపితమైందని ఎమ్మార్పీఎస్ మండల నాయకులు బంగారయ్య అన్నారు. గురువారం ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఎస్సీ వర్గీకరణ పై కోర్టు తీర్పును స్వాగతిస్తూ లింగాలలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. హర్షం వ్యక్తం చేస్తూ మిఠాయిలను పంచి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు అశోక్ ,రాముడు, కృష్ణయ్య, వెంకటేష్, చిన్న, వాడల రాముడు తదితరులు పాల్గొన్నారు.

**ఎస్సి ఎస్టీ వర్గీకరణపై హర్ష వ్యక్తం**

**- ఉమ్మడి జిల్లాల ఎమ్మార్పీఎస్ మాజీ అధ్యక్షులు జెయం మిషేక్**

**మదనాపురం (కొత్తకోట), మేజర్ న్యూస్ :** మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి భుజాన వేసుకొని 30 ఏండ్లు విరామం లేకుండా మంద కృష్ణ మాదిగ పోరాటానికి ఫలితమే ఎస్సి ఎస్టీ వర్గీకరణ అమలు అని గురువారం సుప్రీం కోర్టు ఎస్సి ఎస్టీ వర్గీకరణపై గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందని ఉమ్మడి జిల్లాల ఎమ్మార్పీఎస్ మాజీ అధ్యక్షులు జెయం మిషేక్ సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు సుజ్ఞానం, రత్నం, జయరాజు, సాయిలు, కుర్మయ్య, లక్ష్మణ్, ధనుష్, రమేష్, రాజు, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

**ఎస్సీ ఎస్టీ వర్గీకరణ పై సుప్రీంకోర్టు తీర్పును స్వాగతిస్తున్నాం**

**ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు కొంకి వెంకటేష్**

**గోపాలపేట మేజర్ న్యూస్ :** ఎస్సీ ఎస్టీ వర్గీకరణ పై సుప్రీంకోర్టు విస్తృత ధర్మాసనం అనుకూలంగా తీర్పు ఇవ్వడం పట్ల వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు కొంకి వెంకటేష్ కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో టౌన్ అధ్యక్షులు శివన్న ఉమ్మడి మండలాల ఇన్చార్జి సదేశీలా రెడ్డి మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ ప్రవీణ్ కుమార్ యూత్ కాంగ్రెస్ జిల్లా ఆర్టిఐ విభాగం కొంకి రమేష్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎండి బాల పీర్ చంద్రశేఖర్ బాలయ్య వెంకటయ్య శ్రీరాములు శాంతయ్య రాములు భాస్కర్లున్నారు.

**ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్ల వర్గీకరణపై సుప్రీంకోర్టు సంచలన తీర్పు హర్షం వ్యక్తం చేసిన అడ్వకేట్ బండారు శ్రీనివాస్**

**నర్వ మేజర్ న్యూస్:** విద్య, ఉద్యోగాల్లో రిజర్వేషన్ల కోసం ఎస్సీ, ఎస్టీ వర్గీకరణ అవసరమని, దీనిపై రాష్ట్ర ప్రభుత్వాలకు అధికారం కల్పిస్తూ ఆదేశాలు జారీ చేసిన సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ చంద్రచూడ్ యొక్క 7 గురు సభ్యుల ధర్మాసనం. ఇక రాష్ట్రంలోని ఎస్సీ ఎస్టీ వర్గాలకు చెందిన విద్యార్థులు మరియు నిరుద్యోగులు తమ విద్య ఉద్యోగ రంగాలలో తమ తమ కోటలలో రిజర్వేషన్ ప్రతిఫలాలు పొందే అవకాశం లభించిందని అడ్వకేట్ బండారు శ్రీనివాస్ అన్నారు. దీని వల్ల ఎస్సీ ఎస్టి ఉపకులాలకు కూడ సామాజిక న్యాయం లభించిందని హర్షం వ్యక్తం చేస్తు అడ్వకేట్ బండారు శ్రీనివాస్ అన్నారు.

**దళితుల అభ్యున్నతి కోసం పాటుపడిన కాంగ్రెస్ పార్టీ**

**- ఎస్సీ వర్గీకరణ పై నిబద్ధతను చాటుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం**

**- వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి**

**వనపర్తి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** ఇందిరమ్మ కాలం నుంచి దళిత అభ్యున్నతి కోసం కాంగ్రెస్ పార్టీ పాటుబడి ఉందని, నాటి "గరీబీ హటావో" నినాదం నుంచి నేటి వర్గీకరణ వరకు కాంగ్రెస్ పార్టీ దళితులపై ప్రత్యేక దృష్టి సారించి వారి అభ్యున్నతి కోసం అహర్నిశలు శ్రమిస్తుందని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. ఎస్సీ ఎ.బి.సి.డి వర్గీకరణ పై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును పూర్తిస్థాయిలో స్వాగతించి నేటి నుంచే వర్గీకరణ ను పరిగణలోకి తీసుకొని రానున్న రోజుల్లో నిర్వహించే ప్రభుత్వ పరమైన అంశాలన్నింటిలో ఎ.బి.సి.డి వర్గీకరణ ప్రకారం నిర్ణయాలు తీసుకుంటుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. వర్గీకరణ పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన శ్రమ ఎంతగానో ఉందని ఆ శ్రమ ఫలితమే నేడు ఏబిసిడి వర్గీకరణకు సుప్రీంకోర్టు ఆమోదముద్ర వేసిందని ఆయన పేర్కొన్నారు. సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుకు అనుగుణంగా తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం మాదిగ, మాల ఉప కులాలకు రిజర్వేషన్లు అమలు చేసేందుకు తగిన చర్యలు చేపడుతుందని ఆయన వివరించారు. ఎస్సీ వర్గీకరణ పై ప్రత్యేక ఆర్డినేషన్ ను సైతం తీసుకువచ్చేందుకు ప్రభుత్వం యోచనలో ఉందని ఆయన పేర్కొన్నారు.

**దేవరకద్ర మేజర్ న్యూస్ :** ఎస్సీ వర్గీకరణ కోసం సుప్రీంకోర్టు తీర్పు అమలు ఇవ్వడంతో దేవరకద్ర మండల కేంద్రంలోని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర మండల నాయకులు. ఈరోజు సంబరాలు చేసుకుంటున్నామని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు దొబ్బలి ఆంజనేయులు అన్నారు. ఎస్సీ వర్గీకరణ కోసం మాదిగ జాతి ఉద్యమకారులు ఎంతోమంది అమరులయ్యారని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ గారు పోరాటం చేసరని. ఆయన ఉద్యమం కృషివల్లే ఈరోజు మాదిగ జాతికి న్యాయం జరిగిందని వారు అన్నారు. కావున ఎమ్మార్పీఎస్ నాయకులు ప్రతి గ్రామం గ్రామాలలోని ఈరోజు సంబరాలు వేడుకలు జరుపుకుంటున్నారని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో దేవరకద్ర మండల ఎంఆర్పిఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**వడ్డేపల్లి మేజర్ న్యూస్ :** గత 30 సంవత్సరాల నుండి ఏబిసిడి వర్గీకరణ కోసం పోరాటం చేసిన మందకృష్ణ మాదికకు ఫలితం మందకృష్ణకు అభినందనలు తెలియజేస్తూ ప్రజాసంఘాల నాయకులు శాంతినగర్ అంబేద్కర్ చౌరస్తాలో సంబరాలు జరుపుకున్నారు .ప్రజాసంఘాల నాయకులు మాట్లాడుతూ. సుప్రీంకోర్టు తీర్పుకు అనుకూలంగా ఏబిసిడి వర్గీకరణ చేసినందుకు తెలంగాణ ప్రభుత్వం తరఫున నిర్ణయం తీసుకుంటారని మాదిగ మాల ఉపకులాలకు రిజర్వేషన్లు అమలు చేసినందుకు ప్రభుత్వం తగిన చర్యలు చేపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు కొంకల భీమన్న. తెలంగాణ జన సమితి నాయకులు రామ్మోహన్. దండోరా సీనియర్ నాయకులు రేపల్లె లాజర్. ప్రజా సంఘాల నాయకులు అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఖాళీ స్థలాలకు కంచె ఏర్పాటు



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** మున్సిపల్ పరిధిలోని వివిధ లే అవుట్ లో ఉన్న మున్సిపల్ ఖాళీ స్థలాలకు కంచె ఏర్పాటు చేస్తున్నట్లు మున్సిపల్ చైర్మన్ సత్యం తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ గ్రామపంచాయతీ ఉన్నప్పుడు నిబంధన ప్రకారం గ్రామ పంచాయతీకి కేటాయించిన ఖాళీ స్థలాలను గుర్తించి కంచె ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు, ఈ కాళీ స్థలాలలో వివిధ అభివృద్ధి పనులకు వినియోగిస్తున్నట్లు సత్యం తెలిపారు, కంచె ఏర్పాట్లను పరిశీలించి మున్సిపల్ సిబ్బందికి పలు సూచనలు చేశారు, ఆయన వెంట మున్సిపల్ వైస్ చైర్మన్ షాహెద్, సిబ్బంది తదితరులు ఉన్నారు.

## నాగర్‌కర్నూల్ జిల్లా నూతన వైద్య, ఆరోగ్యశాఖ అధికారిగా స్వరాజ్య లక్ష్మి



**నాగర్ కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** నాగర్ కర్నూల్ జిల్లా నూతన వైద్య ఆరోగ్య శాఖ అధికారిగా స్వరాజ్యలక్ష్మి పదవీ బాధ్యతలు తీసుకున్నారు. ఈ సందర్భంగా నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బి. సంతోష్ కుమార్ ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి రిపోర్టింగ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ రవికుమార్ నాయక్, డీఎంహెచ్ఓ ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## కానిస్టేబుల్‌ను సస్పెండ్ చేసిన జిల్లా ఎస్పీ

**వనపర్తి క్రైమ్, మేజర్ న్యూస్ :** ఖిల్లా ఘనపూర్ పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వర్తిస్తున్న కానిస్టేబుల్ కిషోర్ కుమార్ రెడ్డి 23/07/24 నుంచి 25/07/24 వరకు సెలవులో ఉన్నాడు. తేదీ 24.07 2024 రోజున సదరు కానిస్టేబుల్ వంకేశ్వరం గ్రామం పదర మండలానికి వెళ్లి తిరిగి సాయంకాలం వనపర్తికి వస్తుండగా పదరా పోలీస్ స్టేషన్ ముందు హెడ్ కానిస్టేబుల్ బాలు నాయక్ , పిఎస్ సిబ్బంది, ఎస్సై అందరు కలిసి వాహనాల తనిఖీలు నిర్వహిస్తూ ఉండగా కారులో ప్రయాణిస్తున్న కిషోర్ కుమార్ రాగా ఆ కారును ఆపి తన యొక్క లైసెన్స్ , కారు ఇన్సూరెన్స్ చూపించమని తనిఖీ చేస్తున్న పోలీసులు అడగగా కారులో ఉన్న కానిస్టేబుల్ కిషోర్ కుమార్ రెడ్డి తాగిన మైకంలో హెడ్ కానిస్టేబుల్ ను తిట్టి, కొట్టి డ్యూటీకి ఆటంకం కలిగించినందున సదరు కానిస్టేబుల్ కిషోర్ కుమార్ రెడ్డి పై నాగర్ కర్నూల్ జిల్లా పదర పోలీస్ స్టేషన్లో క్రైమ్ నెంబర్ 43 / 2024 అండర్ సెక్షన్ 132, 121 ( 1), 352 బిఎన్ఎస్ యాక్ట్ ప్రకారం ఎఫ్ ఐ ఆర్ నమోదైంది. కానిస్టేబుల్ కిషోర్ కుమార్ రెడ్డిని రిమాండ్ చేసి జైలుకు పంపినందున సీసీ, ఏ ప్రకారము విచారణ అనంతరం కానిస్టేబుల్ ను విధుల నుండి సస్పెండ్ చేయడం జరిగిందని జిల్లా ఎస్పీ గిరిధర్‌రావు తెలిపారు.

## పిల్లల్లో సృజనాత్మకతను వెలికి తీయాలి ఎంపీడీవో జానయ్య



**కృష్ణ మేజర్ న్యూస్ :** మండలంలోని తంగిడిగిలో అంగన్వాడీ కేంద్రాన్ని ఎంపీడీవో జానయ్య గురువారం తనిఖీ చేసిపలు రిజిస్టర్లను వరిశీలించారు. పిల్లల్లో సృజనాత్మకతను వెలికి తీయాలని ఎంపీడీవో టీచర్లను ఆదేశించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుతూ పిల్లలు,బాలింతల, గర్భిణీలకు పౌష్టికాహారం అందించాలని సూచించారు. అనంతరం నర్సరీలోని మొక్కలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జానయ్య, పంచాయతీ కార్యదర్శి వీరేష్, అంగన్వాడీ సిబ్బంది,ఫీల్డ్ అసిస్టెంట్ నర్సిరెడ్డి పాల్గొన్నారు.

# కౌకుంట్ల మండలంలో పర్యటించిన జిల్లా కలెక్టర్

### - ప్రభుత్వ కార్యాలయాలు, పేరూర్‌లో డబల్ బెడ్ రూమ్లో ఇండ్లు.పాఠశాలలు ఆకస్మిక తనిఖీ









**దేవరకద్ర మేజర్ న్యూస్ :** కౌకుంట్ల మండలంలోనీ గురువారం రోజు జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయ.పర్యటన చేపట్టారు.పలు ప్రభుత్వ కార్యాలయాలు పాఠశాలలు ఆకస్మిక తనిఖీ చేశారు. కౌకుంట్ల మండల తహశీల్దార్ కార్యాలయం ను ఆకస్మిక తనిఖీ చేశారు.తహసిల్దార్ కార్యాలయం లో సిబ్బంది ఎంత మంది ఉన్నారు.సిబ్బంది నిర్వహిస్తున్న విధులను అడిగి తెలుసుకున్నారు. ధరణి స్లాట్ రిజిస్ట్రేషన్ ల గురించి తెలుసుకున్నారు. మండలం లో ప్రభుత్వ మండలం లోని పేరూరు లో నిర్మించిన డబుల్ బెడ్ రూం ఇండ్ల ను కలెక్టర్ పరిశీలించారు. 80 డబుల్ బెడ్ రూం ఇండ్ల నిర్మాణం పూర్తి అయి ఇంకా అంతర్గత.రహదారులు,డ్రెయినేజీ మౌలిక సదుపాయాలు కల్పించివలసి ఉంది.లబ్దిదారులకు ఇంకా కేటాయింపు జరగలేదని అధికారులు వివరించారు. పేరూరు లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తనిఖీ చేశారు.జిల్లా పరిషత్ ఆవరణలో విద్యార్థులు చేతులు శుభ్రం చేసేందుకు నిర్మించిన పాత ట్యాంకు కూలి ఉన్న శిథిలాలు గమనించి తొలగించాలని కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. పరిసరాలు గడ్డి,పిచ్చి మొక్కలు తొలగించి బ్లీచింగ్ వేసి పరిశుభ్రం చేయాలని కలెక్టర్.ఆదేశించారు.మధ్యాహ్న భోజనం పరిశీలించారు. నాణ్యమైన ఆహారం అందించాలని ఆదేశించారు. పాఠశాల ఆవరణ లో ఉన్న అంగన్ వాడి కేంద్రాలను తనిఖీ చేశారు.పిల్లల హాజరు శాతం పరిశీలించి,పిల్లల బరువును కలెక్టర్ కొలిచి పరిశీలించారు.అంగన్వాడీ కేంద్రాల ద్వారా గర్భిణీలు,పిల్లలకు పోషకాహారం సక్రమంగా అందించాలని కోరారు. పి.హెచ్.సి నీ ఆకస్మిక తనిఖీ చేశారు.పి.హెచ్.సి లో సిబ్బంది హాజారు రిజిష్టర్ పరిశీలించారు. పి.హెచ్.సి.లో రోగులతో మాట్లాడి వైద్య సేవలు గురించి తెలుసుకున్నారు.ఆసుపత్రి లో బెడ్ లపై ఉన్న బెడ్ షీట్ లు ఎప్పటి కప్పుడు దోభి తో ఉతికించి శుభ్రం చేస్తున్నట్లు ఆసుపత్రి సిబ్బంది తెలిపారు.ఆసుపత్రికి వచ్చే గర్భిణీలు,బాలింతలకు బోజన సరఫరా గురించి తెలుసుకుని సూచనలు చేశారు.ఆసుపత్రి ఆవరణ పరిశీలించారు. సీజనల్ వ్యాధులు రాకుండా పరిసరాలు పరిశుభ్రం గా ఉంచాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.కలెక్టర్ వెంట తహశీల్దార్ ఎల్లయ్య ,సంబంధిత అధికారులు ఉన్నారు.

## తల్లి పాల ఆవశక్యతపై విస్తృతంగా ప్రచారం నిర్వహించాలి

### - జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగ రావు



**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** జిల్లాలో తల్లి పాల ఆవశక్యతపై గ్రామాలలో విస్తృతంగా ప్రచారం నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగ రావు అధికారులకు ఆదేశించారు. గురువారం కార్యాలయంలోని తన ఛాంబర్ లో జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాల నిర్వహణపై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం తల్లిపాల వారోత్సవాలలోని ప్రతి కార్యక్రమాన్ని సమర్థవంతంగా మన జిల్లాలో నిర్వహించాలని సూచించారు. మండల స్థాయిలో వైద్యశాఖ, ఐసిడిఎస్ శాఖలు సంయుక్తంగా సమావేశాలు నిర్వహించి తల్లి పాల ప్రాముఖ్యతను తెలియజేసే విధంగా రోజువారి కార్యక్రమాలు నిర్వహించి విజయవంతం చేయాలన్నారు. జిల్లాలో బ్రెస్ట్ ఫీడింగ్ పెంపు కోసం అధికార యంత్రాంగం పూర్తి బాధ్యతతో పని చేయాలన్నారు. ప్రసవం సాధారణంగా జరిగినా లేక సిజేరియన్ ద్వారా పుట్టిన శిశువుకు గంటలోపు తల్లి పాలు పట్టించాలన్నారు. ముర్రుపాల విశిష్టత వివరించాలని, ముర్రుపాలు బిడ్డ ఎదుగుదలకు, రోగ నిరోధక శక్తి పెంచేందుకు దోహదపడుతుందని, ఈ అంశాన్ని విస్తృతంగా గర్భిణీ స్త్రీలకు తెలియజేయాలని అన్నారు. కొందరు తల్లులు తమ ఉద్యోగ, ఆరోగ్య రీత్యా, ఇతరత్రా కారణాలతో పోత పాలు పడుతున్నారు, వాళ్ళకు తల్లిపాల ఆవశక్యతపై అవగాహన కల్పించాలన్నారు. గ్రామీణ ప్రాంతాలలో విస్తృతంగా ప్రచారం చేయడానికి ఆడియో క్లిప్స్ మరియు వీడియో క్లిప్స్ రూపొందించాలని తెలిపారు. ఈ సందర్భంగా తల్లిపాల ప్రాముఖ్యతపై ముద్రించిన కరపత్రాలను సంబంధిత అధికారులతో కలిసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి సుధారాణి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ సిద్దప్ప, జిల్లా కో-ఒర్డినటర్ కళ్యాణ్ , సీడీపీఓలు, సూపర్వైజర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణ పై సుప్రీంకోర్టు తీర్పు అమలుపరచాలి

### - మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్



**మహబూబ్‌నగర్, మేజర్ న్యూస్:** ఎస్సీ వర్గీకరణ పై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును ప్రభుత్వాలు వెంటనే అమలు చేయాలని రాష్ట్ర మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ డిమాండ్ చేశారు. గురువారం తెలంగాణ చౌరస్తాలో వివిధ సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన సంబరాల్లో ఆయన పాల్గొన్నారు. గతంలో రిజర్వేషన్లు తొలగించాలని పలువురు పట్టు పట్టిన విషయాన్ని గుర్తు చేశారు ఎస్సీ వర్గీకరణ అంశంతో ప్రజల మధ్యల గొడవలు సృష్టించాలని కొందరు గతంలో ప్రయత్నించారని చెప్పారు. ఎస్సీ వర్గీకరణ చేయాలని బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో అసెంబ్లీలో తీర్మానం చేసి పంపించినట్లు తెలిపారు. మంత్రిగా ఉన్న సమయంలో ఎస్సీ వర్గీకరణ అంశంపై పలుమార్లు అసెంబ్లీలో మాట్లాడడం జరిగిందని చెప్పారు. ప్రభుత్వం కాలయాపన చేయకుండా సుప్రీంకోర్టు తీర్పును వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.

విలేకరులు కావలెను
సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక
సూర్య లో పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు
నాగర్‌కర్నూల్ జిల్లా : నాగర్‌కర్నూల్ టౌన్, బల్మూర్, మన్ననూర్, కొల్లాపూర్, పెద్దకొత్తపల్లి, కోడేరు, తాడూరు, ఉప్పునుంతల
ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.
ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
9059897456,
9440126456